ప్రశ్నోత్తరాంధ్ర వాక్యకరణము

By

సీతారామశాస్త్రి పుదూరి 1951

uau.8275

C. 4300

# ప్రకాశకుల విజ్ఞప్తి

ప్రశ్నోత్తరాంధ్రవ్యాకరణమునుపేరిటి యీ వ్యాకరణమును ఒక శతాబ్దిక్రిందటనే శ్రీపుదూరి సీతారామశాస్త్రిగారు రచించిరి. శ్రీ శాస్త్రిగారు సంస్కృతాంధ్రములయందఖండ పండితులు. బాలురకే కాక పెద్దలకు నత్యంతోపయుక్తమగు 'పెద్దబాలశిక్ష'ను గూర్చి నూఱుసంవత్సరములక్రిందటనే ప్రకటించి యాంధ్రావనిలో నిరక్షరాస్యతను నిర్మూలము గావింపుటకు పూనుకొని దేశమునకు మహోపకృతి యొసర్చియున్నారు. గ్రంథకర్తపే రెఱుఁగకున్నను పెద్దబాలశిక్షపే రెఱుఁగనివా రాంధ్రదేశమున నుండరు. శ్రీశాస్త్రిగారు బాలురకు సులభముగ వ్యాకరణపరిజ్ఞానము కలుగుట కిట్లు ప్రశ్నోత్తరరూపమున వ్యాకరణమును సులభపద్ధతిలో రచించియున్నారు. సూత్రములను కంఠస్థముచేసికొనవలె ననిన తలనొప్పి వచ్చు విద్యార్థుల కిమ్మని ఎంతయు ఉపయోగకరమగుటచే మేమిపుడు దీనిని ముద్రించుచున్నాము.

శ్రీపుదూరి సీతారామశాస్త్రిగారివూర్వులు నెల్లూరు జిల్లా నాయుడుపేట సమీపమునఁ గల పుదూరుగ్రామనివాసులు కావుననే వారియింటిపేరు 'పుదూరు' అయినది! ఈ వంశమువారు గొప్ప విద్వాంసులు. శ్రీవేంకటగిరిప్రభువులు ఈ పుదూరిద్రావిడపండితుల పాండిత్యప్రకర్షకు మెచ్చి ఆవంశీయులకు ఈ గ్రామమును ఓసఁగిరి. శ్రీప్రభువుల కాంబూలపు ఖర్చునకై సంవత్సరమునకు 350 వరహాలు చెల్లించుచు వంశ

పారంపర్యముగా దీని ననుభవించుట కేర్పాటు చేయఁబడి యున్నది. తద్వ్యంశీయులిప్పటికి నా యీనాములననుభవించు చున్నారు.

ఈ 'ప్రశ్నోత్తరాంధ్రవ్యాకరణము' నన్నయభట్టీయము (ఆంధ్రశబ్దచింతామణి) మున్నగు ప్రాచీనాంధ్రవ్యాకరణముల ననుసరించి ప్రశ్నోత్తరపద్ధతిలో కూర్పఁబడినది. ఇది రచించువఱకును తెలుఁగుభాషకు వచనరూపమగు వ్యాకరణమొక్కటియును లేదు. ప్రాచీనవ్యాకరణములు సంస్కృతాంధ్రభాషలలో పద్యరూపముననే ఉండినవి. సుప్రసిద్ధమై నేఁడు బహుళప్రచారమున నున్న 'బాలవ్యాకరణము'నకంటె ఇది ప్రాచీనము. దానికి నాధారము కూడ నిదియే యని లక్షణోదాహరణములను బట్టి స్పష్టమగుచున్నది. శ్రీచిన్నయసూరి సాధింపక విడిచి శ్రీబహుజనపల్లి సీతారామాచార్యులవారి త్రిలింగలక్షణశేషమును ప్రౌఢవ్యాకరణమున సాధింపఁబడిన ప్రయోగంబులందు సాధింపఁబడియున్నవి. ఇ ట్లియ్యది యెంతయు నుత్తమోత్తమమయి ఉన్నది.

ఇట్టి గ్రంథము భాషావాఙ్మయజిజ్ఞాసువుల కత్యంతోపయోగకర మని భావించి నిపుడు ప్రకటించుచున్నాము. ఈగ్రంథవ్యాప్తికి ఆంధ్రభాషాభిమానులందఱు తోడ్పడుదురని యాశించుచున్నాము.

చెన్నపురి
కండయాశ్పేట,
ఏప్రిలు 1951

ఇట్లు,
వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులు.

# పీఠిక

చెన్నపురంబున నున్న వివేకగుణసమృద్ధిగల శ్రీమంతుల చేత గల్పితంబైన హిందూవిద్యాసభలో సంస్కృతభాషా పండితుండగు పుదూరి సీతారామశాస్త్రి మహారాజరాజశ్రీ మేస్తరుమహుళులోవొరగారి యనుజ్ఞవడసి నన్నయభట్టీయము మొదలగు నాంధ్రవ్యాకరణముల శోధించి సుఖముగా బాలురకు బోధ కలిగెడిరీతిని నేర్పరిచిన దీప్రశ్నోత్త రాంధ్రవ్యాకరణము.

ఇది సంజ్ఞాపరిచ్ఛేదము సంధిపరిచ్ఛేదము శబ్దపరిచ్ఛేదము కారకాదిపరిచ్ఛేదము క్రియాపరిచ్ఛేద మని యైదుపరిచ్ఛేద ములు గానున్ను అందు మొదటిపరిచ్ఛేదము భాషాప్రకరణము వర్ణప్రకరణము నామప్రకరణ మని మూఁడుప్రకరణములు గానున్ను,

రెండవపరిచ్ఛేదము:—అచ్చుసంధిప్రకరణము, హల్సంధి ప్రకరణము, సముదాయసంధిప్రకరణ మని మూఁడుప్రకరణ ములుగానున్ను,

మూఁడవపరిచ్ఛేదము:—అజంతశబ్దప్రకరణము, హలంత ప్రకరణ మని రెండుప్రకరణములుగానున్ను,

నాలవపరిచ్ఛేదము:—విభక్తిప్రకరణము, సమాసప్రకరణము మిశ్రప్రకరణ మని, మూఁడుప్రకరణములుగానున్ను,

వీనవపరిచ్ఛేదము:—క్రియాప్రకరణము, కర్తృపురుషప్రకరణము, కారయిత్రుపురుషప్రకరణము, విశేషప్రకరణ మనియైదుప్రకరణములుగానున్ను విభాగింపఁబడియున్నది.

శ్రీ

# ప్రశ్నోత్తరాంధ్రవ్యాకరణము

ప్ర—ప్రశ్నోత్తరాంధ్రవ్యాకరణంబున నెన్ని పరిచ్ఛేదంబులు?

ఉ—సంజ్ఞాపరిచ్ఛేదము, సంధిపరిచ్ఛేదము, శబ్దపరిచ్ఛేదము, కారకాదిపరిచ్ఛేదము, క్రియాపరిచ్ఛేద మని యైదు పరిచ్ఛేదంబులు.

## సంజ్ఞాపరిచ్ఛేదము

ప్ర.—సంజ్ఞాపరిచ్ఛేదంబునం దెన్ని ప్రకరణంబులు?

ఉ—భాషాప్రకరణము, వర్ణప్రకరణము, నామప్రకరణ మని మూఁడు ప్రకరణములు.

## భాషాప్రకరణము

ప్ర.—ఆంధ్రభాష యేలాగు పుట్టినది?

ఉ.—సంస్కృతప్రాకృతభాషలవలనఁ బుట్టినది.

ప్ర.—ఆంధ్రభాషలో నెన్ని భేదంబులు?

ఉ—తత్సమంబు, తద్భవంబు, దేశ్యంబు, గ్రామ్యంబని నాలుగుభేదంబులు.

ప్ర.—తత్సమం బనఁగా నేలాటిది?

ఉ.—సంస్కృతప్రాకృతశబ్దంబులమీఁద నున్న విభక్తులను దెరిపి తెనుఁగు విభక్తులు మొదలగువాటిని గలిపి పలుకఁబడునవి తత్సమంబులు.

ప్ర.—అవి యెన్ని విధంబులు?

ఉ.—సంస్కృతతత్సమంబులు, ప్రాకృతతత్సమంబు లని రెండు విధంబులు.

ప్ర.—సంస్కృతతత్సమంబు లెట్టివి? ప్రాకృతతత్సమంబు లెట్టివి?

ఉ—దేవ, వనితా, వనం, అనే సంస్కృతశబ్దంబులకు, దేవుండు వనిత వనము అనేవి తత్సమంబులు.

జడా, జమో, అనే ప్రాకృతశబ్దాంబులకు, జడ, జముడు అనేవి తద్భవంబులు.

ప్ర.—తద్భవంబు లనఁగా నెట్టివి ?

ఉ.—సంస్కృత, ప్రాకృతశబ్దాంబులయం దున్న వర్ణంబులకు కొన్నియెడల లోపము, కొన్నియెడల నాధిక్యమును గలిగి వలుకఁబడునవి తద్భవంబులు.

ప్ర.—అవి యెన్ని విధంబులు ?

ఉ.—సంస్కృతతద్భవంబులు, ప్రాకృతతద్భవంబు లని రెండు విధములు.

ప్ర.—సంస్కృతతద్భవంబు లెట్టివి? ప్రాకృతతద్భవంబు లెట్టివి ?

ఉ. సముద్రుఁ, చంద్రుఁ, పద్యం అనే సంస్కృతశబ్దాంబులకు సంద్రము చందురుఁడు, గోడ అనేక తద్భవంబులు.

కంసో, పవాలో, పరిగో, అనే ప్రాకృతశబ్దాంబులకు కంచు, పవడము, పరి అనేవి తద్భవంబులు.

ప్ర.—దేశ్యంబు లనఁగా నేలాటివి ?

ఉ.—లోకవ్యవహారసిద్ధంబులై శాస్త్రనిషిద్ధంబులు గానివి దేశ్యంబులు.

ప్ర.—దేశ్యంబు లెన్నివిధంబులం ?

ఉ.—త్రిలింగదేశ్యంబు లన్యదేశ్యంబు లని రెండు విధంబులం.

ప్ర.—త్రిలింగదేశ్యంబు లేలాటివి? వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—స్పష్టార్థకంబులై యొత్తక్షరములు మొదలైన వర్ణంబులు లేక వలుకఁబడే తెనుఁగుశబ్దాంబులు త్రిలింగదేశ్యంబులు. వానికి పాలు, పెరుఁగు, నెయ్యి, రోలు, రోకలి మొదలైనవి యుదాహరణంబులు.

ప్ర.—అన్యదేశ్యంబు లేలాటివి? వానికి నుదాహరణంబు లేలాగు ?

ఉ.—తెనుఁగువారు అన్యదేశభాషను తమ భాషలోఁగలిసి వలుకఁగా వాడుకపడినవి యన్యదేశ్యంబులు. వానికి కాపు, ధాత, ధరి, మేను, మోచి కొను మొదలయినవి యుదాహరణంబులు.

ప్ర.—గ్రామ్యంబు లనఁగా నెట్టివి ?

ఉ.—లోకమునందు వాడుక గలిగి యున్నవియైనను, శాస్త్రవిరుద్ధంబులైనవి గ్రామ్యంబులు.

ప్ర.—గ్రామ్యంబు లెన్ని విధంబులు ?

ఉ.—నింద్యగ్రామ్యంబు లనింద్యగ్రామ్యంబు లని రెండు విధంబులం.

ప్ర.—నింద్యగ్రామ్యంబు లేలాగంటివి? అనింద్యగ్రామ్యంబు లేలాగంటివి ?

ఉ.—వస్తాము, తెస్తాము, ఇస్తాము మొదలగు ప్రయోగరూఢంబులు గాని శబ్దంబులు నింద్యగ్రామ్యంబులు.

కరకంరుము, ప్రాణగొడ్డము మొదలగు ప్రయోగరూఢంబులగు శబ్దంబు లనింద్యగ్రామ్యంబులు.

## వర్ణప్రకరణము

ప్ర.—సంస్కృతభాష నెన్ని వర్ణంబులు ?

ఉ.—వీఁబది వర్ణంబులు.

ప్ర.—అవి యేవి ?

ఉ.—అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అఃక ఖ గ ఘ ఙ, చ ఛ జ ఝ ఞ, ట ఠ డ ఢ ణ, త థ ద ధ న, ప ఫ బ భ మ, య ర ల వ శ ష స హ ళ క్ష ఱ యని యేఁబదివర్ణంబులం. ఇచ్చట నొందరు 'ఌ' వర్ణ దీర్ఘము లేదనియుం, ఋకారము గల దనియుఁ జెప్పిరి.

ప్ర.—ప్రాకృతభాష నెన్ని యక్షరంబులు ?

ఉ.—సంస్కృతవర్ణంబులలో ఋ ౠ ఌ ౡ ఐ ఔ ఙ ఞ శ ష వర్ణంబులు దక్క తక్కిన ఱం ప్రాకృతభాషాక్షరంబులం.

ప్ర.—ఆంధ్రభాష నెన్ని వర్ణంబులు ?

ఉ.—వీఁబదియేను వర్ణంబులు.

ప్ర.—అవి యేవి?

ఉ.—అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః, క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య ర ఱ ల ళ ఴ వ శ ష స హ ఱ అని ౫౩.

ప్ర—వానిలో అచ్చు లెన్ని? హల్లు లెన్ని? ఉభయమాత్రంబు లెన్ని?

ఉ—అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అనే ఈ ఁబదున్ను అచ్చులు. క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య ర ఱ ల ళ ఴ వ శ ష స హ ఱ అనే 3ర హల్లులు. అం అః అనే ఈ 3 ను ఉభయమాత్రంబులు.

ప్ర.—ప్రాణంబు లనఁగా నేమి? ప్రాణి లనఁగా నేమి?

ఉ—అచ్చులు ప్రాణంబులు. హల్లులు ప్రాణులు.

ప్ర—అచ్చులలో హ్రస్వంబు లనఁగా నేమి? దీర్ఘంబు లనఁగా నేమి?

ఉ—అ ఇ ఉ ఋ ఌ ఎ ఒ ఈ 8ను హ్రస్వంబులు. ఆ ఈ ఊ ౠ ౡ ఏ ఐ ఓ ఔ ఈ ౯-యమూ దీర్ఘంబులు.

ప్ర.—వానిలో వక్రంబు లనఁగా నేమి? వక్రతమంబు లనఁగా నేమి?

ఉ—ఎ ఏ ఒ ఓ లు వక్రంబులు. ఐ ఔ లు వక్రతమంబులు.

ప్ర—హల్లులలో వర్గ లనఁగా నేలాటివి?

ఉ.—క ఖ గ ఘ ఙ ఈ ౫ను కవర్గ, చ ఛ జ ఝ ఞ ఈ 8ను చవర్గ, ట ఠ డ ఢ ణ ఈ ౫ను టవర్గ, త థ ద ధ న ఈ ౫ను తవర్గ, ప ఫ బ భ మ ఈ ౫ను పవర్గ యని చెప్పంబడును.

ప్ర—వానిలో పరుషంబు లనఁగా నేమి?

ఉ.—వర్గలయొక్క మొదటి వర్ణంబులు పరుషలు.

ప్ర—వానిలో పరళ లనఁగా నేమి?

ఉ—వర్గలయొక్క మూఁడవ వర్ణంబులు పరళలు.

ప్ర.—వానిలో స్థిరవర్ణంబు లనఁగా నేవి?

ఉ.—పరుషసరళలుదక్క తక్కినవల్లులం స్థిరవర్ణంబులం.

ప్ర.—వానిలో ద్రుతవర్ణంబు లనఁగా నేవి?

ఉ.—నకారంబు ద్రుతవర్ణంబు.

ప్ర.—వానిలో నంతస్థ లనఁగా నేవి?

ఉ. య ర ల వ ఈనాలుగు నంతస్థలు.

ప్ర.—ఆంతస్థ లెన్నివిధంబులు?

ఉ.—లఘువు లలఘువు లని రెండు విధంబులం.

ప్ర.—లఘువు లనఁగా నేవి? అలఘువు లనఁగా నేవి?

ఉ.—సాయాజ్ఞ, సాయల్లు, అనుచోట్ల నచ్చుకంటె పరంబగునచ్చుకు సాదే శంబుగా వచ్చు యశ్రుతి యను పేరు గల యకారమున్న, కరము, పరము అనునిట్టిచోట్ల నున్న రవర్ణమును, ఆలం, ఆలస్యము అనునిట్టి చోట్ల నున్నలవర్ణమును, ఏగ్గువడియె, దేవ్వడువలికెఁ అనునిట్టి చోట్లను పకారమున సాదేశంబుగ వచ్చు పకారమును లఘువులు. వా ప్రవిశమ లయిన యత్నము, ఇట్టి, మట్టి కళకళ, వచనము మొద లగుచోట్ల నున్న యకార శకటరేఫ కకార పకారము లలఘువులు.

ప్ర.—ఉద్యమాక్షరంబులలో నర్ధానుస్వారం బెయ్యది? పూర్ణానుస్వారం బెయ్యది? విసర్గ యన నెయ్యది?

ఉ.—అం అను నరసున్న యర్ధానుస్వారంబు. ఇదే ఖండానుస్వారం బనియుం జెప్పఁబడును. అం అను నెఱసున్న పూర్ణానుస్వారంబు. ఇదే పూర్ణ బిందు వనియుం జెప్పఁబడును. అః అను రెండుసున్నలు విసర్గయని చెప్పఁబడును.

ప్ర.—అర్ధానుస్వారంబున కెన్ని భేదంబులు? పూర్ణానుస్వారంబున కెన్ని భేదంబులు?

ఉ.—రెంటికిని సిద్ధము, సాధ్య మని రెండేసి భేదంబులం.

ప్ర.—సిద్ధం బనఁగా నెయ్యది? సాధ్యం బనఁగా నెయ్యది?

ఉ.—శబ్దముతోఁగూడ బుట్టినది సిద్ధంబు. శాస్త్రముచేఁ బడ్డనది సాధ్యంబు.

ప్ర.—సిద్ధార్థానుస్వారం బెట్టిది? సాధ్యార్థానుస్వారం బెట్టిది?

ఉ.—కలఁగి, చెలఁగి, మెలఁగి ఇవి మొదలయిన దిక్కుల సిద్ధార్థానుస్వారంబు. దేవుఁడు, భీముఁడు ఇవి మొదలయిన దిక్కుల సాధ్యార్థానుస్వారంబు.

ప్ర.—సిద్ధపూర్ణానుస్వారం బెట్టిది? సాధ్యపూర్ణానుస్వారం బెట్టిది?

ఉ.—అందము, చందము ఇవి మొదలయిన దిక్కుల సిద్ధపూర్ణానుస్వారంబు. దేవుండు, భీముండు ఇవి మొదలయిదిక్కుల సాధ్యపూర్ణానుస్వారంబు.

ప్ర.—అర్ధానుస్వారం బెక్కడెక్కడ నేరీతిగా నాను?

ఉ.—హ్రస్వాక్షరమునీఁద కలంగి, చెలంగి, దేవుండు, భీముండు అని పూర్ణముగాను బోను. దీర్ఘాక్షరమునీఁద వాఁక, పోఁక, తోఁక అని ఖండముగానే యుండును.

ప్ర.—అకారాదివర్ణములకు నుత్పత్తిస్థానము లేవి?

ఉ.—అ ఆ క ఖ గ ఘ ఙ హ ఆం ఈ ఁ దీనికిని స్థానము కంఠము కావున నివి కంఠ్యంబులు, ఇ ఈ చ ఛ జ ఝ ఞ య శ ఈ ఁ దీనికి తాలువులు స్థానంబు కావున నివి తాలవ్యంబులు, ఋ ౠ ట ఠ డ ఢ ణ ర ఱ ష ళ ఈ ఁఁ దీనికి మూర్ధ స్థానంబు కావున నివి మూర్ధన్యంబులు; ఌ ఎ ఏ త థ ద ధ న ల ఴ ఐ జీ ఈ ఁఁ దీనికి దంతంబులుస్థానంబులు కావున నివి దంత్యంబులు; ఉ ఊ ప ఫ బ భ మ ఈ ఽ దీనికి ఓష్ఠంబులు స్థానంబులు కావున నివి ఓష్ఠ్యంబులు; ఎ వీ ఐ ఈ ౩ దీనికి కంఠతాలువులు స్థానంబులు కావున నివి కంఠతాలవ్యంబులు; ఒ ఓ ఔ ఈ ౩ దీనికి కంఠోష్ఠంబులు స్థానంబులు కావున నివి కంఠౌష్ఠ్యం

ఱులు, వకారమునకు దంతోష్ఠంబులు స్థానంబులు కావున నివి దంత్యోష్ఠ్యంబు ఋఌణనమ ఈ ఎ కిని సాసిక్యయును స్థానంబుకావున నివి సానిక్యంబులు.

ప్ర.—అచ్చులకు హల్లులతోఁ జేరునపుడు సంకేతంబు లేలాగు?

ఉ.—అకారమునకు తెలకట్టు. ఆకారమునకు దీర్ఘము; ఇకారమునకు గుడి; ఈకారమునకు గుడిదీర్ఘము; ఉకారమునకు కొమ్ము; ఊకారమునకు కొమ్ముదీర్ఘము; ఋకారమునకు వట్రపసుడి. ౠకారమునకు వట్రువ గుడిదీర్ఘము, ఎకారమునకు ఏత్వము; ఏకారమునకు ఏత్వము; ఓకారమునకు ఓత్వము; ఔకారమునకు ఔత్వము అని సంకేతంబులు.

ప్ర.—హల్లులు హల్లులతోఁ జేరునపుడు సంకేతంబు లేలాగు?

ఉ.—కకారమునకు 'కామడి, నకారమునకు నామడి, మకారమునకు మామడి; యకారమునకు కియ్యావడి, శేషపు క్రార, వలపలగిలక యని సంకేతంబు లున్నవి. కావున నా సంకేతంబులే హల్లుల క్రింద వ్రాయబడుచున్నవి.

ప్ర.—సంకేతంబు లేని హల్లు లేవి?

ఉ.—పై నుదహరింపబడిన హల్లులు దక్క తక్కిన హల్లులకు సంకేతంబు లేదు. కావున నవే హల్లు క్రింద వ్రాయఁబడుచున్నవి.

ప్ర.—తలకట్టు లేకయే అకారముతోఁ గూడినట్లు పలుకఁబడేవి యేవి?

ఉ.—ఖ ఙ జ ఞ ట ణ ద ల ళ ఱ యిం ర్ ఁ యఃలు.

ప్ర.—వర్ణోచ్చారణక్రమం బేలాటిది?

ఉ.—అకారము; ఇకారము; ఉకారము; ఋకారము; ఌకారము అని రవర్ణబండితాలం దక్క తక్కిన వర్ణముల నన్నిటిని నికారశబ్దముతోఁ జేర్చి పలుకుటయును, రవర్ణబండితాలను, శేష, శకటరేఫ యని, ఇకారశబ్దముతోఁ జేర్చి పలుకుటయును వర్ణోచ్చారణక్రమంబు.

ప్ర —తలకట్టుగల యకార మెక్కడ నుండును? హ్రస్వ యొకారము గల యకార మెక్కడ నుండును?

ఉ —క్రియలయందు భూతకాలమును దెల్పుచున్న యకారమును, పదాది యందున్న యకారమును, హ్రస్వఎకారముతోఁగూడి యుండును. దానికి కనియె, వినియె, చనియె, యొస్తె ఇవి మొదలయినవి యుదాహరణంబులు. తక్కిన యకారము తలకట్టుతోఁగూడి యుండును. దానికి ఆయన, సాయన, సోమయ, రామయ ఇవి మొదలయినవి యుదాహరణంబులు.

ప్ర.—పదాదియందునను, చ, జ లలో దంత్యంబు లేలాగున నుండును? తాలవ్యంబు లేలాగున నుండును?

ఉ —దంత్యంబులగు చ, జ, లు తలకట్టుతోఁ గూడి యుండును. తాలవ్యంబులగు చ, జ, లు హ్రస్వఎకారముతోఁ గూడి యుండును. చేమురు, చేక్కార, కోట, బేలంబు, చెలువ, చెయ్యి. జెముడు, జెట్టి—ఇవి మొదలయినవి యుదాహరణంబులు.

## నామప్రకరణము

ప్ర.—నామం బనఁగా నేది?

ఉ —విభక్తులకు యోగ్యంబులయిన దేవ, దాన యనునవి మొదలుగాఁగల సంస్కృతశబ్దములను, వానితో సమంబులగు గోడ, మేడ మొదలగు తెనుఁగుశబ్దంబులను నామంబులం.

ప్ర —వర్ణకంబు లనఁగా నేవి?

ఉ —నామంబులకు పరంబుగావచ్చు డు, ము, వు లు మొదలయినవి వర్ణకంబులం.

ప్ర.—క్రియ లనఁగా నేవి?

ఉ —పోషించు మ్రొక్కు మొదలయినవి క్రియలం.

ప్ర.—కళ లనఁగా నేవి? అవి యేలాగున నుండును?

ఉ.—మధ్యమపురుష క్రియలును, శేషాంత మాంత క్రియలును, యొక్క మన్వయంతంబులును, ప్రథమాంతపదంబులును గూర్చి ద్వితీయాంతపదంబులును, ఇంచుక, కాసంత, మొదలయినకించిదర్థకశబ్దంబులును, భళీ మొదలయిన ప్రశంసార్థక శబ్దంబులును, ఓహోహో మొదలయిన ఆశ్చర్యార్థకశబ్దంబులును, అకటా మొదలగు సంతాపార్థకశబ్దంబులును, ఎపుడు, అపుడు, ఏమి అను శబ్దంబులును, నిన్నే, నన్నే అను ఏవార్థకశబ్దంబులును, వచ్చి, పోయి మొదలగు క్త్వాప్రత్యయార్థక శబ్దంబులును, గద గదా యను కిలార్థకశబ్దంబులును, ఓరక, మిక్కిలి మొదలగు తృష్ణిమర్థకశబ్దంబులును ఈ మొదలగునవి కళలు.

ఈ శబ్దంబులకు నకారంబు తుద నుండదు.

ప్ర.—ద్రుకప్రకృతికంబు లనఁగా నేవి? వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—కళాశబ్దంబులం దక్క కక్కిన శబ్దంబులు ద్రుకప్రకృతికంబులు. వానికి నకారము తుద నుండును వానికి, శత్రులన్, గెలిచెన్, మిత్రులన్, మనిచెన్ ఇద్యాదు లుదాహరణంబులు.

ఇది సంజ్ఞాపరిచ్ఛేదము.

## సంధిపరిచ్ఛేదము

ప్ర.—సంధిపరిచ్ఛేదమనంబు నెన్ని ప్రకరణంబులు?

ఉ.—అచ్సంధిప్రకరణంబు; హల్సంధిప్రకరణంబు, పదాదాయసంధిప్రకరణం బని మూఁడు ప్రకరణంబులు

### అచ్సంధి ప్రకరణము

ప్ర.—అచ్సంధి యనఁగా నేలాటిది?

ఉ.—అచ్చుల నచ్చులతోను, హల్లులతోను గలిపి పలుఁ బునపుడు, అచ్చునకు చేయఁబడు సాగేమలోపాదేశరూపంబగు కార్యంబు అచ్సంధి.

ప్ర.—ఆగమసంధి యనఁగా నెటువంటిది?

ఉ.—మునుపటియచ్చువర్ణం బేదు మరియొక వర్ణం బాగమసంధి.

ప్ర.—అది యెన్ని విధంబులు?

ఉ.—యకారాగమసంధి, శకాగమసంధి, నకారాగమసంధి, టకారాగమసంధి యని నాల్గు విధంబులు.

ప్ర.—యకారాగమసంధి యెక్కడ వచ్చును?

ఉ.—హ్రస్వంబు లేని శబ్దంబులయొక్కతుద నున్న, అ ఆ ఇ ఈ ఎ ఏ ఐ ఒ ఓ ఔ, ఈ పది యచ్చులకంటెను, పరంబగు నచ్చునకు ముందు యావచ్చును. ఇదే యశ్రుతి యని చెప్పఁబడుచున్నది.

ప్ర.—ఇందుకు నుదాహరణంబు లేవి?

ఉ.—మేనయత్త, నవలాయది, హరియకడు, క్రియాచ్ఛె, వచ్చియొల్లె, జేజే యాచ్చెన్, మైయెరపు, ఇకఁడేమొ యీశ్వరుఁడు, రోయాని, గ్లాయందయించెన్, ఇవి మొదలయినవి యుదాహరణంబులు

ప్ర.—శకాగమసంధి యెక్కడ వచ్చును?

ఉ.—కర్మధారయసమాసంబులయందు ఆకారాంతోకారాంతపదములకు ఆలు శబ్దము పరంబగునపుడు లోపాగమసంధి వచ్చును. అయ్యకారంబునకు ఉకారంబు వచ్చును.

ప్ర.—టకారాగమసంధి యెక్కడ వచ్చును?

ఉ.—షష్ఠీతత్పురుషసమాసంబులయం దచ్చు పరంబగునపుడును, కర్మధారయసమాసంబులయందు పరుషసరళములు పరంబులగునపుడును తూర్చి, బట్టి, అందు న, ఈ పర్ణకంబులు పరంబులగునపుడును, సామాంతమందున్న ఉకారమునకు టకారాగమసంధి వచ్చును.

ప్ర.—ఇందుకు నుదాహరణంబు లేవి?

ఉ.—రాజాసెమట, పామునెమ్ములు, మోమునందము, ఇవి షష్ఠీతత్పురుషసమాసంబులయందు నుదాహరణములు.

గండున్‌గోయిల, మనుపున్ జెక్కలు, మురువున్ డెక్కలు సొగసున్ దలిరులు, కలంకున్ బలుకులు, కటకున్ గజ్జెలు, అలరున్ బొంబమ్ము, పాలుపున్ డాలు, వలపున్ దిన్నెలు, కఱుకున్ బల్లెము, ఇవి కర్మధారయసమాసంబులయందు నుదాహరణంబులు.

దేవున్ గూర్చి, బ్రాహ్మణున్ బట్టి, దేవునందు, సొగసున్‌దనము, ఇవి గూర్చి మొదలగు పర్ణకంబులు పరంబులగునపుడు నుదాహరణంబులు.

ప్ర.—టకారాగమసంధి యెక్కడ వచ్చును?

ఉ.—కర్మధారసమాసంబులయందు పాదాంతమునందును, ఉకారమునకు వచ్చు పరంబగునపుడు టకారాగమసంధి వచ్చును.

ప్ర.—ఇందుకు నుదాహరణంబు లేవి?

ఉ. చిగురుటాకులు, కఱకుటమ్ములు, నిగ్గుటద్దము, ఇవి మొదలయినవి యుదాహరణంబులు.

ప్ర. లోపసంధి యనగా నెటువంటిది?

ఉ.—రెండచ్చులను జేర్చి పలుకునపు డొక యచ్చు నశించుట లోపసంధి.

ప్రశ్నోత్తర—2

ప్ర.—ఈ సంధి యే యచ్చులకు వచ్చును?

ఉ.—అ ఇ ఉ ఎ ఈ నాలుగచ్చులకును వచ్చును.

ప్ర.—ఆకారమునకు లోపసంధి యొక్కడెక్కడ నేకాశ వచ్చును?

ఉ.—కొన్ని చోట్ల పదాంతమునందును, కొన్ని చోట్ల పదాదియందును, కొన్ని చోట్ల పదమధ్యమునందును, వికల్పముగ వచ్చును.

ప్ర.—పదాంతమునందు ఈ సంధికి నుదాహరణంబు లేవి?

ఉ.—మేనత్త, లెస్సగు, ఎల్లపుడు, యివి మొదలయినవి యుదాహరణంబులు. ఇచట సంధి లేనపుడు, మేనయత్త, లెస్సయగు, ఎల్లయపుడు, యని యశ్రుతి వచ్చును.

ప్ర.—పదాదియందు ఈ సంధికి నుదాహరణంబు లేవి?

ఉ.—కాఁపుది, బావనది, అట్టిది మొదలయినవి యుదాహరణంబులు. ఈ సంధి లేనపుడు కాఁపది, బావనయది, అట్టియది, అని మొదటి యుదాహరణయందు ఉకారలోపమును తక్కిన యుదాహరణంబుల యందు యశ్రుతియును వచ్చును.

ప్ర.—పదమధ్యమునందు ఈ సంధికి నుదాహరణంబు లేవి?

ఉ.—అబ్బరము, అబ్బను, ఇవి మొదలయినవి యుదాహరణంబులు.

ప్ర.—ఇకారమునకు లోపసంధి యొక్కడెక్కడ వచ్చును?

ఉ.—పదాంతమునందును పదమధ్యమునందును వచ్చును.

ప్ర.—పదాంతములయం దెచోట్ల నిత్యముగ వచ్చును?

ఉ.—ప్రథమపురుష క్రియలయందును, మధ్యమపురుష క్రియలయందును మఱి నాల్వాదులయందును నిత్యముగ వచ్చును.

ప్ర.—వీనికి నుదాహరణంబు లేవి?

ఉ.—చనిరార్యులు, వచ్చిరార్యులు, ఇవి మొదలయినవి. ప్రథమపురుష క్రియలయందు నుదాహరణంబులు, కంటివంబను, పోషించిరివన్యుల,

ఇవి మొదలయినవి మధ్యమపురుషక్రియలయందు నుదాహరణంబులు, మగసాలు, అబ్బడాలు, ఇవి మొదలయినవి మగసాల్వాదులయందు నుదాహరణంబులం.

ప్ర.—పదాంతంబులయందు ఏచోట్ట వికల్పముగ వచ్చును?

ఉ.—ఉత్తమపురుషక్రియలయందును, వినిశబ్దాంబునందును, తదాదులయందును, కిమాదులయందును వికల్పముగ వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేవి?

ఉ.—కొలిచితార్యుల, కొలిచితిసార్యుల, విడిచితర్యుల, విడిచితినర్యుల, ఇవి మొదలయినవి యుత్తమపురుషక్రియలయందు నుదాహరణంబులం. అయ్యనేనంబనేనిం గొలిచెద, అయ్యనేనినంబనేని గొలిచెద, ఇవి యేనిశబ్దాంబునందు నుదాహరణంబు. అదేమి, అదియేమి, ఇదేమి, ఇదియేమి, ఇవి మొదలయినవి తదాదులయందు నుదాహరణంబులం. ఏమయ్య, ఏమియయ్య, ఇవి మొదలయినవి కిమాదులయందు నుదాహరణంబులం. ఇచట లోపంబు లేనపుడు యశ్రుతి.

ప్ర.—పదమధ్యంబునందు నెచోట్ట నేలాగున వచ్చును?

ఉ.—పదమధ్యాంబులయందు నలడాదులతో గూడుకొని యున్న ఇకారము నకు వికల్పముగ వచ్చును.

ప్ర.—దీనికి నుదాహరణంబు లేవి?

ఉ.—ఉనికి, ఉన్కి, మూలికి, మూల్కి, ఱుడిపి, ఱుడ్పి, అనురిచి, అనుర్చి, తనరిచి, తనర్చి, చెరిచి, చెర్చి, ఇవి మొదలయినవి యుదాహరణంబులం.

ప్ర.—ఉకారమునకు లోపం బెచోట్ట వచ్చును?

ఉ.—పదాంతమునందును, పదమధ్యంబునందును వచ్చుం.

ప్ర.—పదాంతమునందు నెచోట్ట నిత్యముగ వచ్చును?

ఉ.—ఇంపును, సొంపును, దేవుఁడతడు, గురుదేవులారాధ్యులు ఇవి మొదలయిన ప్రథమావిభక్తిసంబంధి యగు నుకారమునకు నిత్యముగ వచ్చును.

ప్ర.—పదాంతమునందు నుకారంబునకు నెచ్చోట్ల రాదు?

ఉ.—కొలంతుసార్యుల, పోషింతునీశ్వరుఁడు, ఇవి మొదలయిన తద్ధర్మక్రియలయందు రాదు.

ప్ర.—పదాంతమునందు నెచ్చోట్ల వికల్పముగ వచ్చును?

ఉ.—ద్వితీయాది విభక్తులయందును, వర్తమానార్థకచువర్ణకమునందును, వికల్పముగ వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేవి?

ఉ.—మమ్మేలు, మమ్మూలు, నీకొఱకునిచ్చెద, నీకొఱకిచ్చెద, నీకారోగ్యము, నీకునారోగ్యము. క్రియయందనుస్వర, క్రియయందునసుస్వర, ఇవి ద్వితీయాది విభక్తులయందు నుదాహరణంబులు.

నగుచిట్టనియె, నగుచునిట్టనియె, అనుచిట్టనియె, అనుచునిట్టనియె, ఇవి వర్తమానార్థక చువర్ణకంబున కుదాహరణంబులు.

ప్ర.—సమాసంబునందు ఉకారమునకు లోపంబు ఎచ్చోట నేలాగున వచ్చును?

ఉ.—సమాసంబునందు పూర్వపదాంతమునం దున్న రవర్ణోకారమునకు లోపము వికల్పముగ వచ్చును.

ప్ర.—దీనికి నుదాహరణంబు లేవి?

ఉ.—కారుపోతు, కార్పోతు, గోరుపులి, గోర్పులి, ఇవి మొదలయినవి.

ప్ర.—పదమధ్యమునం దుకారమునకు లోపం బెచ్చోట నేలాగు వచ్చును?

ఉ.—పదమధ్యమునందున్న వలడాదిసంబంధియగు నుకారంబునకును కదాది గణము నందున్న పూర్వోకారమునకును లోపంబు వికల్పంబుగ వచ్చును.

ప్ర.—వీటికి నుదాహరణంబు లేవి?

ఉ.—పునుక, పున్క, చిలుక, చిల్క, కడుపు, కడ్పు, ఆపుడు, ఆప్డు, ఇపుడు, ఇప్డు, ఎపుడు, ఎప్డు కపురము, కప్రము, ఇవి మొదలయినవి యుదాహరణంబులు.

ప్ర.—పదమధ్యమునందున్న నువర్ణోకారమునకు లోపమును, నకారమునకు బిందువును ఎచ్చోట నేలాగున వచ్చును?

ఉ.—వర్తమానార్థక చువర్ణకంబు పరంబగునపుడు రెండును వికల్పముగ వచ్చును.

ప్ర.—వీనికి నుదాహరణంబు లేవి?

ఉ.—అనుచు, అన్చు, అంచు, వినుచు, విన్చు, వించు, కనుచు, కన్చు, కంచు, ఇవి మొదలయినవి.

ప్ర.—ఆ, ఇ, ఉ ఎ, ఈ నాలుగింటికిని లోపం బేకబ్దంబులు పరంబులగునపుడు నిత్యముగ వచ్చును?

ఉ.—పరిమాణార్థక శబ్దంబులును, ఆకుశబ్దమును, అంబాద్యర్థకశబ్దములును పరంబులగునపుడు ఆ ఇ ఉ 3 కిని, ఎదు పరంబగునపుడు ఎకారమునకును నిత్యముగ వచ్చును.

ప్ర.—వీనికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—మూనెదు, పడెదు, రూమెదు, పోకంత, కంచంత, కానంత, ఇంచేని పడేసి, నూకేసి, రూకెత్తు, కానెత్తు, దుడ్డెత్తు, ఇవి పరిమాణార్థక శబ్దంబులు, పరంబులగునపు డుదాహరణంబులు. పొగాకు, మూడాకు, చెట్టాకు, ఇవి ఆకుశబ్దము పరంబగునపు డుదాహరణంబులు పాపమ్మ, బుచ్చమ్మ, పోమమ్మ, పోలక్క, దేవయ్య, దేవన్న, దేవక్క ఇవి అంబాద్యర్థకంబులు పరంబగునపు డుదాహరణంబులు. గిన్నెడు, దొన్నెడు, ఇవి హ్రస్వఎకారంబునకు ఎదుపరంబగునపు డుదాహరణంబులు.

ప్ర.—ద్విరుక్తశబ్దంబులయందు నేలాగు లోపసంధి వచ్చును?

ఉ.—వానియందు మొదటిశబ్దమంతుదనున్న అ ఇ ఓ ఈ 3 కిని అచ్చు పరంబగునపుడు లోపమువచ్చును.

ప్ర.—వీనికి నుదాహరణంబు లేవి?

ఉ.—అన్నన్న, ఏమేమి, ఓవోవో, ఇవి మొదలయినవి యుదాహరణంబులు.

ప్ర.—ఆదేశసంధి యనఁగా నేలాంటిది?

ఉ.—ఒక వర్ణమును పోఁగొట్టి మఱియొక వర్ణంబు వచ్చుట.

ప్ర.—ఇది యే యచ్చులకు వచ్చును?

ఉ.—అ, ఉ ఈ రెంటికిని వచ్చును.

ప్ర.—ఆకారంబున కాదేశం బెచట వచ్చును?

ఉ.—అలక్ష్యమానసంబునందు విభక్త్యంతాకారమునకు ఇకారాదేశమువచ్చును.

ప్ర.—దీనికి నుదాహరణంబు లేవి?

ఉ.—నీచేతిపోరు, నాతోడిచెలిమి, నాఁటలనిచేరిమి, ఇవి యుదాహరణంబులు.

ప్ర.—ఉకారంబునకు ఆదేశసంధి యెచ్చట వచ్చును?

ఉ.—అలక్ష్యమానసంబునందు, అందు విభక్తియందున్న ఉకారమునకు అలియను నాదేశంబు వచ్చును. నాయందలికరుణ, నీయందలిభక్తి, ఇవి మొదలయినవి యుదాహరణంబులు.

## హల్సంధి ప్రకరణము

ప్ర.—హల్సంధి యనఁగా నేలాటిది?

ఉ.—హల్లును కలికి కలుగునపుడు హల్లుకు వచ్చునాదేశంబు హల్సంధి.

ప్ర.—ద్రుతంబునకు సరళస్థిరవర్ణంబులు పరంబులగునపుడు ఏమి కార్యంబులు వచ్చును? వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—దానికి నపుడు స్వల్పము, సంశ్లేషము, బిందువు, లోపమును వచ్చును. దానికి, కొలుతును గదాధరు, కొలుతున్ గదాధరు, కొలుతుం గదా

ధరు, కొలుతుగదాధరు, ఇవి సరళవర్ణంబు పరంబగునపు డుదాహరణంబులు.

పల్లుడును సత్యము, పలుకుడు సత్యము, ఇవి స్థిరవర్ణంబు పరంబగునపు డుదాహరణంబులు.

ప్ర.—ద్రుతంబునకు పరుషముల కాదేశంబుగవచ్చుసరళలు పరంబగునపుడు వీమి కార్యంబులు వచ్చును. దానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—దానికి సపుడు బిందువును, సంశ్లేషమును వచ్చుఁ. దానికి దేవున్ గొలిచెద, దేవుంగొలిచెద, అని యుదాహరణంబులు.

ప్ర.—పరుషములకు సరళ లెచ్చోట వచ్చును?

ఉ.—ద్రుతప్రకృతికంబులకంటెను పరంబులగు పరుషలకు, సరళములు, క్రమముగ వచ్చును.

ప్ర.—వీనికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—దేవునిం గొలిచెద, మిగులంజక్కనివాఁడు, వచ్చెందక్కరి, దేవుందలఁతు, వనుంబ్రోవుము, ఇవి మొదలయినవి యుదాహరణంబులు.

ప్ర.—పరుషములకు గసడదవలు ఎక్కడ వచ్చును?

ఉ.—ప్రథమావిభక్తులకంటెను పరంబులగు పరుషములకు వచ్చును.

ప్ర.—వీనికి నుదాహరణంబు లేవి?

ఉ.—పిరిగలవాఁడు, దానముపేసెన్, వరుఁడుడెక్కులాడు, తనయిల్లుదామరతంపర, నిజమువలుకన్, ఇవి ప్రథమావిభక్తికి నుదాహరణంబులు. చేయుచున్నాడుగదా, అప్పుడుగనియె, ఇపుడుగనియె, ఎపుడువచ్చె, ఇవి ప్రథమాసమానంబులకు నుదాహరణంబులు.

ప్ర.—గసడదవలు మఱియెక్కడ వచ్చును?

ఉ.—ద్వంద్వసమాసంబునఁదు నుక్తరవాదియందున్న పరుషలకును వచ్చును.

ప్ర.—వీనికి నుదాహరణంబు లేవి?

ఉ.—వ్రాతగోతలు, కాలుపీకులు, టక్కుడెక్కులు, తల్లిపండ్రులు, డోరు వల్లెలు, ఇవి మొదలగునవి.

ప్ర.—పరుషములకు గసడదవలు ఎచ్చట రావు?

ఉ.—తెనుగుశబ్దములకంటెను పరంబులగు తత్సమశబ్దంబులయొక్క పరుష ములకు రావు.

ప్ర.—దీనికి నుదాహరణంబు లేవి?

ఉ.—దోర కడుపించె, సిరి చంచలము, ఆది టంకము, ఇది తోయము. అతడు పరమదయాళువు. ఇవి మొదలయినవి.—

## సముదాయసంధి ప్రకరణము

ప్ర.—సముదాయసంధి యనఁగా నేమి?

ఉ.—అచ్చులతోఁగూడిన హల్లుకు హల్లు పరంబగునపుడు వచ్చు లోపము గాని, ఆదేశము గాని సముదాయసంధి యనఁబడును.

ప్ర.—'ము' అనే సముదితాక్షరంబునకు నెక్కడ నేమి వచ్చును?

ఉ.—ముపర్ణకంబునకు పదుధాతువు పరంబగునపుడు లోపమున్ బిందువున్, పట్టి, పాఁటు, అనునవి పరంబగునపుడు. లోపము వికల్పముగ వచ్చును.

ప్ర.—దీనికి నుదాహరణంబు లేవి?

ఉ.—భయపడి, భయంబడి, భయముపడి, పదపడి, పసంపడి, పదముపడి, సూత్రపట్టినట్టు, పంతోషపాటు, ఇవి మొదలగునవి.

ప్ర.—మరియు దానికి నెక్కడ నేమి వచ్చును?

ఉ.—కర్మధారయసమాసమునందును, వికారార్థంబునందును ముపర్ణకమునకు పుంపు ఆను నాదేశములు నిత్యముగ వచ్చును.

ప్ర.—వీనికి నుదాహరణంబు లేవి?

ఉ.—పరసపుపలుకు, పరసంపుపలుకు, కపకపుబొమ్మ, కపకంపుబొమ్మ.

ప్ర.—ఈ యాదేశంబు లెచ్చట రావు?

ఉ.—బహువచనంబున రావు, పరసమూలుపలుకులు, ఇవి మొదలయినవి యుదాహరణంబులు.

ప్ర.—న్న, ల్లు, అను పర్ణంబులకు నెక్కడ నేమి వచ్చును?

ఉ.—సమాసంబునందు ద్విత్వయుక్తంబులగువానియొక్క మొదటి నపర్ణ లపర్ణంబులకు వికల్పంబుగ లోపంబు వచ్చును. వీనికి కన్నుదోయి, కనుదోయి, కల్లుకుండ, కలుకుండ, ఇవి మొదలయినవి యుదాహర ణంబులు.

ప్ర.—నామంబులయొక్క తుదనున్న రుల్వాదులకు నెక్కడ నేమివచ్చును?

ఉ.—విభక్తిపరంబగునపుడును,సమాసంబునందును వానికి టొట్వాదులువచ్చును.

ప్ర.—రుల్వాదు లనగా నేమి?

ఉ.—రు, ల్లు, డు, లి, య్యి, యి, ట్లు, ను. ఇవి మొదలయినవి.

ప్ర.—టొట్వాదు లనగా నేమి?

ఉ.—టి, ంటి, లి, లిన్, ఇవి మొదలయినవి.

ప్ర.—వీనికిని దాహరణంబులేవి?

ఉ.—ఏరు, ఏటికి, ఏటికాలువ, విల్లు వింటికి, వింటిసారి, తూము, తూటికి, తూటిబండ, అంబలి, అంబటికి, అంబటిపిట్ట, నెయ్యి, నేతికి, నేతి మంత, రాయి, రాతికి, రాతిబావి, గొట్టు, గొర్తికి, గొర్తిబట్టెలు, కన్ను, కంటికి, కంటితుద, ఇవి మొదలయినవి.

ప్ర.—మరియుం దేనికి నెచ్చట నేది వచ్చును?

ఉ.—తాను, నేను, అను శబ్దంబులయొక్క నుపర్ణంబునకు లోపంబు వికల్పముగ వచ్చును. తాను ఘనుఁడు, తా ఘనుఁడు, నేను వింటి, నే వింటి, ఇవి మొదలయినవి యుదాహరణంబులు

సముదాయసంధి ముగిసెను.

ఇది సంధిపరిచ్ఛేదము.

# శబ్దపరిచ్ఛేదము

ప్ర.—శబ్దపరిచ్ఛేదమునం దెన్ని ప్రకరణంబులు?

ఉ.—అజంతశబ్దప్రకరణంబు, హలంతశబ్దప్రకరణం బని రెండు ప్రకరణంబులు.

## అజంత ప్రకరణము

ప్ర.—అజంతశబ్దంబు లెన్ని విధంబులు?

ఉ.—అవ్యయంబులు, నామంబు లని రెండు విధంబులు.

ప్ర.—అవ్యయంబు లనఁగా నేలాటివి?

ఉ.—ఓహో, ఔర, మరి, నుమ్ము, గదా, ఆకటా, అయ్యో, కటకటా, మర్ము ధిక్, అని ఈలాగున విభక్తులును, లింగంబులును, లేనివై చలుకఁబడేవి అవ్యయంబులు.

ప్ర.—నామంబు లనఁగా నేలాటివి?

ఉ.—దేవుండు, దేవుని, దేవునిచేత, దేవునికొఱకు, అని ఈలాగున లింగంబులుగలిగినవియై విభక్తులతోఁ గూడి చలుకఁబడేవి నామంబులు.

ప్ర.—నామంబు లెన్ని విధంబులు?

ఉ.—మహత్తు లమహత్తు లని రెండు విధంబులు.

ప్ర.—మహత్తు లనఁగా నేవి?

ఉ.—స్త్రీపశుజడవాచకంబులకంటె నన్యంబులైనవియం వానివిశేషణంబులును మహత్తులు.

ప్ర.—అమహత్తు లనఁగా నేవి?

ఉ.—స్త్రీవాచకంబులను వానివిశేషణంబులును అమహత్తులు.

ప్ర.—మహత్తులమీఁదను, అమహత్తులమీఁదను, మనువిభక్తు లెన్నివిధంబులు?

ఉ—ప్రథమ, ద్వితీయ తృతీయ, చతుర్థి, పంచమి, షష్ఠి, సప్తమి, అని యేడు విధంబులు.

ప్ర.—ప్రథమావిభక్తి కెన్ని విధంబులు.

ఉ—కేవలప్రథమ, సంబోధనప్రథమ అని రెండు విధంబులు.

ప్ర.—ప్రథమావిభక్తి కెన్ని రూపంబులు?

ఉ—డు, ము, వు, లు, అని నాల్గు రూపంబులు.

ప్ర—వానిలో నేకవచనంబునందు వచ్చునది యేది? బహువచనంబునందు వచ్చునది యేది?

ఉ—డు, ము, వు, ఈ మూఁడును ఏకవచనంబునందు వచ్చును. లు, బహువచనంబునందు వచ్చును.

ప్ర—ఆ యేకవచనంబులలో మహత్తులమీఁద వచ్చునది యేది? అమహత్తుల మీఁద వచ్చునది యేది? రెంటిమీఁదను వచ్చునది యేది?

ఉ—"డు", అనునది మహత్తులమీఁదను, "ము", అనునది యమహత్తుల మీఁదను, 'వు", అనునది రెంటిమీఁదను వచ్చును.

ప్ర—"డు" వర్ణకము ఎచ్చోట నిత్యము? ఎచ్చోట వికల్పము?

ఉ—కేవలప్రథమార్థమునందు నిత్యము సంబోధనమునందు వికల్పము.

ప్ర—డు వర్ణకము జేఱితోఁ గూడి వచ్చును?

ఉ—ఆర్ధానుస్వార, పూర్ణానుస్వారంబులతోఁ గూడి వచ్చును.

ప్ర—సంబోధనమునందు శబ్దాంబులయొక్క తుదిను, ఏకవచన, బహువచనంబులకు నేమేమి యాగమంబులు వచ్చును?

ఉ—ఏకవచనంబునకు ఆదాగమమును, బహువచనంబునకు ఆరాగమమును, వచ్చును.

ప్ర.—మూవర్ణకంబునకు పరముగా నేమి వచ్చును?

ఉ—ము, ఖు, అనునవి రెండును, హ్రస్వంబుకంటె పరముగా నున్న, మూవర్ణకమునకు వికల్పముగా వచ్చును.

ప్ర.—ఆ మ ఖి లు రెండును వచ్చునపుడు పూర్వమువర్ణంబున కేమి వచ్చును?

ఉ.—మ అనునది పరంబగునపుడు సంశ్లేషమును, ఖి అనునది పరంబగునపుడు బిందువును వచ్చును.

ప్ర.—ద్వితీయావిభక్తి కెన్ని రూపంబులు?

ఉ.—ని ను ల హార్థి గురించి అని యైదు రూపంబులు.

ప్ర.—వానిలో నేకవచనంబునందు వచ్చునవి యేవి? బహువచనంబునందు వచ్చునవి యేవి? రెంటను వచ్చునవి యేవి?

ఉ.—ని ను అనునవి రెండును ఏకవచనంబునందు వచ్చును. ల అనునది బహువచనంబునందు వచ్చును. హార్థి గురించి అనునవి రెంటను వచ్చును.

ప్ర.—ని ను అనునవి ఏలాగున వచ్చును?

ఉ.—విశేషముగ వచ్చును.

ప్ర.—ఆ యేకవచనంబులలో ని వర్ణకం బెచట వచ్చును? ను వర్ణకం బెచట వచ్చును?

ఉ.—శబ్దాంతమునందున్న ఉకార ఇకారములమీద ని వర్ణకమును తక్కినచోట్ల ను వర్ణకమును వచ్చును.

ప్ర.—తృతీయావిభక్తి కెన్ని రూపంబులు?

ఉ.—చే చేత తో తోడ అని నాల్గు రూపంబులు.

ప్ర.—వానిలో నేది యేవచనంబునందు వచ్చును?

ఉ.—అన్నియును రెండు వచనంబులయందును వచ్చును.

ప్ర.—చతుర్థీవిభక్తి కెన్ని రూపంబులు?

ఉ.—కై కొఱకు అని రెండు రూపంబులు.

ప్ర.—వానిలో నే వచనంబునం దెద్ది వచ్చును?

ఉ.—రెండును రెంటను వచ్చును.

ప్ర.—పంచమీవిభక్తికి కెన్ని రూపంబులు?

ఉ.—పట్టి వలన కంటె అని మూఁడు రూపంబులు.

ప్ర.—వానిలో నేవచనంబునం దెద్ది వచ్చును?

ఉ.—అన్నియును రెండు వచనంబులయందును వచ్చును.

ప్ర.—షష్ఠీవిభక్తికి కెన్ని రూపంబులు?

ఉ.—కి కు లో లోపల యొక్క అని యైదు రూపంబులు.

ప్ర.—వానిలో నే వచనంబునం దేది వచ్చును?

ఉ.—అన్నియును రెండు వచనంబులయందును వచ్చును.

ప్ర.—కి పర్ణకం బెక్కడ వచ్చును? కు పర్ణకం బెక్కడ వచ్చును?

ఉ.—ఇకారాంత ఈకారాంత ఏకారాంతములమీఁద కి పర్ణంబులుఁ గిక్కినవానిమీఁద కు పర్ణకమును వచ్చును.

ప్ర.—సప్తమీవిభక్తికి కెన్ని రూపంబులు?

ఉ.—అందు న విషయము నిమిత్తము అంగ అని యైదురూపంబులు.

ప్ర.—వానిలో నేది యెక్కడ నేవచనంబున వచ్చును?

ఉ.—అందు అనునది అన్నిశబ్దంబులమీఁద రెండు వచనంబులయందును వచ్చును. న అనుశబ్దము ఉకారాంత జడవాచకంబులమీఁదను ము ఖువు అనువానిని అంతమునందుఁగల జడవాచకములమీఁదను నేకవచనంబునందు వచ్చును.

ప్ర.—రెండు వచనంబులయందును వచ్చు విభక్తులకు నేకవచనంబున భూర్వాగమనం బెక్కడనేమి వచ్చును?

ఉ.—మహచ్ఛబ్దంబులమీఁద సావిభక్తులకు నేకవచనంబున వికల్పముగా స్యాగమంబు వచ్చును.

ప్ర.—ఏకవచనంబున నిత్యముగా సాగమం బెక్కడ దేనికి వచ్చును?

ఉ.—ఉకార ఓకార ఋకారములకు పరంబుగా నున్న కపర్ణకంబునకు వచ్చును.

ప్ర.—ఆ విభక్తులకు బహువచనంబున నన్ని శబ్దంబులమీఁదను పూర్వాగమం బేమి వచ్చును?

ఉ.—లాగమంబు వచ్చును.

ప్ర.—అకారాంతమహచ్ఛబ్దంబులకు నన్ని విభక్తులయందు నైకార్యము వచ్చును?

ఉ.—ఉకారంబు వచ్చును.

ప్ర.—దానికి నుదాహరణం బేది?

ఉ.—దేవ అనునది అకారాంత మహచ్ఛబ్దంబు. దానికి ఉకారంబు రాఁగా దేవు అనునది యుదాహరణంబు.

ప్ర.—దేవు అనే ప్రకృతిమోద కేవల ప్రథమయందు రూపంబు లేలాగు?

ఉ.—ఏకవచనంబున డు వర్ణకమున్ దానికి పూర్ణార్ధానుస్వారములున్ వచ్చి దేవుండు దేవుఁడు అని రెండు రూపంబులు బహువచనంబు లు వర్ణకము వచ్చి దీవులం అని రూపంబు.

ప్ర.—ఆ ప్రకృతిమోద సంబోధనప్రథమయందు రూపంబు లేలాగు?

ఉ.—ఏకవచనంబున డువర్ణకము వికల్పము గాన నది వచ్చునపుడును రానపుడును ఆదాగమమును ఆదాగమంబును వచ్చి దేవుండ దేవుఁడా దేవ దేవా అని మూల్గు రూపంబులం బహువచనంబున లువర్ణకమును ఆరాగమమును వచ్చి దేవులార అనిరూపంబు.

ప్ర.—ఆ ప్రకృతిమోద ద్వితీయయందు రూపంబు లేలాగు?

ఉ.—ఏకవచనంబున 'ని' వర్ణకంబు వికల్పము గాన నది వచ్చునపుడు దేవుని అనియును, రానపుడు దేవు అనియును ఆవచనంబునందే గూర్చి గురించి అను వర్ణకంబులు వచ్చునపుడు ద్యాగమంబును నకారాగమసంధియను వికల్పముగ వచ్చుటచేత దేవునిగూర్చి దేవునింగూర్చి దేవుఁగూర్చి దేవుంగూర్చి దేవునిగురించి దేవుఁగురించి దేవుంగురించి అని పదిరూపంబులు బహువచనంబున 'ల' వర్ణకము వచ్చి దేవుల అని

యును ఆవచనంబునందే కూర్చి గురించి వర్ణకములు వచ్చునపుడు లాగమంబు వచ్చి దేవులఁగూర్చి దేవులంగూర్చి దేవులఁగురించి దేవులం గురించి అని యైదు రూపంబులు.

ప్ర.—ఆ ప్రకృతిమాఁద కృతీయయందు రూపంబు లేలాగు?

ఉ.—ఏకవచనంబున చే చేత తో తోడ అను వర్ణకంబులువచ్చుచుండఁగా స్యాగమము వికల్పముచేత దేవునిచే దేవుచే దేవునిచేత దేవుచేత దేవుఁతో దేవుతో దేవునితోడ దేవుతోడ అని యెనిమిది రూపం బులు. బహువచనంబున ఆ సాఁగువర్ణకములు వచ్చి లాగమంబు నిత్యముగవచ్చుటచేత దేవులచే దేవులచేత దేవులతో దేవులతోడ అని నాల్గు రూపంబులు.

ప్ర.—ఆ ప్రకృతిమాఁద చతుర్థియందు రూపంబు లేలాగు?

ఉ.—ఏకవచనంబున కై కొఱకు అను వర్ణములు వచ్చి స్యాగమవికల్పముచేత దేవునికై దేవుకై దేవునికొఱకు దేవుకొఱకు అని నాల్గు రూపంబులు. బహువచనంబున ఆ వర్ణకములు వచ్చి లాగమంబు నిత్యముగ వచ్చుట చేత దేవులకై దేవులకొఱకు అని రెండు రూపంబులు.

ప్ర.—ఆ ప్రకృతిమాఁద పంచమియందు రూపంబు లేలాగు?

ఉ.—ఏకవచనంబున పట్టి వలన కంటె అను వర్ణకంబు వచ్చుచుండఁగా స్యాగమవికల్పముచేత దేవునిపట్టి దేవుపట్టి దేవునివలన దేవువలన దేవునికంటె దేవుకంటె అని యాఱురూపంబులు బహువచనంబున ఆ వర్ణకంబులు వచ్చుచుండఁగా లాగమంబు నిత్యముగా వచ్చుటచేత దేవులపట్టి దేవులవలన దేవులకంటె అని మూఁడు రూపంబులు.

ప్ర.—ఆ ప్రకృతిమాఁద షష్ఠియందు రూపంబు లేలాగు?

ఉ.—ఏకవచనంబున స్యాగమంబు రాఁగా ఇకారాంతమూటచేత వర్ణకంబు వచ్చి దేవునికి అనియును స్యాగమమురానపుడు ఉకారాంతమూటచేత ఈ వర్ణకంబు వచ్చి అపుడు నాగమంబు వచ్చుటచేత దేవునకు

అనియంను లో లోపల యొక్క వర్ణకంబులు వచ్చునపుడు స్వాగ మంబు వచ్చునపుడు దేవునిలో దేవునిలోపల దేవునియొక్క అనియంను. రానపుడు దేవులో దేవులోపల దేవుయొక్క అనియంను నెనిమిది రూపంబులు.

బహువచనంబుల లో లోపల పు యొక్క అను వర్ణకంబులును వానికి లాగమంబును వచ్చి దేవులలో దేవులలోపల దేవులకు దేవుల యొక్క అని సాల్గురూపంబులు.

ప్ర.— ఆ ప్రకృతిమోద షష్ఠమియందు రూపంబు లేలాగు ?

ఉ.—ఏకవచనంబున అందు వర్ణకము రాగా స్వాగమంబువచ్చునపుడు దేవుని యందు స్వాగమంబురానపుడు నకారాగమసంధివచ్చి దేవునందు అని రెండురూపంబులు బహువచనంబున సా వర్ణకము రాగా లాగమంబు వచ్చి వికల్పముగా సంధివచ్చుటచేత దేవులందు దేవులయందు అని రెండు రూపంబులు.

ప్ర.—ఆకారాంత మహచ్ఛబ్దంబులలో లాంతశబ్దంబునకు నెక్కడ నేమి విశేషంబు ?

ఉ.—లాంతంబునకు ప్రథమాబహువచనంబునందున్ ద్వితీయా బహువచ నంబునందున్ రు ర వర్ణకంబులుదక్క తక్కిన బహువచనంబుల యందు రాగమంబును వచ్చి బాలురు బాలుర బాలురచేత అని విశే షంబులు.

ప్ర.—వానిలో సురశబ్దంబునకు నెక్కడ నేమి విశేషంబు ? దాని రూపంబు లేలాగు ?

ఉ.—సురశబ్దంబునకు సప్తమి విభక్తులయందును ఏకవచనంబును ఉకారంబును లేదు. సురలు సురల సురలచేత అని రూపంబులు.

ప్ర.—వానిలో తద్భవశబ్దంబులకు రూపంబు లేలాగు ?

ఉ—వానికి చేందురుడు చేందురులం అని దేవశబ్దంబునకువలె రూపంబులు.

ప్ర—వానిలో లెక్కగుశబ్దంబులగు నేశాదులకు నొక్కొడ నేమి విశేషంబు?

ఉ—వానికి సన్నివిభక్తులయందును ఉకారము రాకపోవడము విశేషంబు.

ప్ర—ఏశాది శబ్దంబు లనఁగా నేవి?

ఉ—ఒక్కండు మగఁడు అతఁడు ఇతఁడు ఎవ్వఁడు గొల్లఁడు మనమఁడు అల్ల్ఁడు అప్పుఁడు మిండడు గండడు ఇత్యాదులును మంగఁడు సంగఁడు గంగఁడు ఎల్ల్ఁడు మల్లఁడు ఇత్యాది జనసామంబులును, ఏశాదులు.

ప్ర—వానిలో అన్నాది శబ్దంబులకు నేమి విశేషంబు?

ఉ—వానికి ప్రథమైకవచనలోపమును అన్ని విభక్తులయందును ఉకారము రాకపోవడమును విశేషంబు.

ప్ర—అన్నాదిశబ్దంబు లేవి?

ఉ—అన్న అప్ప ఆయ్య దూత మొదలయినవి.

ప్ర—ఆకారాంత మహచ్ఛబ్దంబులకు సన్ని విభక్తులయందు నేమి విశేషంబగు కార్యంబు? ఎన్ని రూపంబులు?

ఉ—అన్ని విభక్తులయందును ప్రాస్వంబు విశేషంబగు కార్యంబు విశ్వపుఁడు విశ్వపులు అని దేవశబ్దంబునకుంబలె రూపంబులు.

ప్ర—ఆకారాంతంబులగు నమహచ్ఛబ్దంబులకు ప్రథమైకవచనంబు దక్కి తక్కినవిభక్తులయందు నంతట నేమి కార్యంబు వచ్చును?

ఉ—ప్రథమైకవచనంబున వచ్చే మువర్ణకమును దానిపైని వచ్చు మువర్ణకమును దానిపై వచ్చు మూ బు వర్ణములును అప్పుడు పూర్వమువర్ణకమునకు వచ్చేసంశ్లేషబిందువులంను తక్కిన విభక్తులయందు సన్నిటసాగమంబులుగ వచ్చును.

ప్ర—ఆకారాంతామహచ్ఛబ్దంబగు వనశబ్దంబునకు కేవల ప్రథమయందు రూపంబు లేలాగు?

ప్రశ్నోత్తర—3

ఉ.—ఏకవచనంబున వనకు వనమ్ము వనంబు అని మూఁడు రూపములు బహువచనంబున వనములు వనమ్ములు వనంబులు అని మూఁడు రూపంబులు.

ప్ర.—దానికి సంబోధన ప్రథమయందు రూపంబు లేలాగు?

ఉ.—ఏకవచనంబున వనమ వనమా వనమ్మ వనమ్మా వనంబ వనంబా అని యాఱు రూపంబులు. బహువచనంబున వనములార వనమ్ములార వనంబులార అని మూఁడురూపంబులు.

ప్ర.—దానికి ద్వితీయయందు రూపంబు లేలాగు?

ఉ.—ఏకవచనంబున వనమును వనమ్మును వనంబును వనమునుగూర్చి వనమ్మునుగూర్చి వనంబునుగూర్చి వనముగురించి వనమ్ముగురించి వనంబుగురించి అని తొమ్మిది రూపంబులు. బహువచనంబున వనముల వనమ్ముల వనంబుల వనములగూర్చి వనమ్ములగూర్చి వనంబులగూర్చి వనములగురించి వనమ్ములగురించి వనంబులగురించి అని తొమ్మిది రూపంబులు.

ప్ర.—దానికి తృతీయయందు రూపంబు లేలాగు?

ఉ.—వనముచే వనమ్ముచే వనంబుచే వనముచేత వనమ్ముచేత వనంబుచేత వనముతో వనమ్ముతో వనంబుతో వనముతోడ వనమ్ముతోడ వనంబుతోడ అని పండ్రెండు రూపంబులు. బహువచనంబున వనములచే వనమ్ములచే వనంబులచే ఈలాగే చే' కాది వర్ణకంబులయందు రాఁగా పండ్రెండు రూపంబులు.

ప్ర.—దానికి చతుర్థియందు రూపంబు లేలాగు?

ఉ.—ఏకవచనంబున వనమునకై వనమ్మునకై వనంబునకై ఈలాగే కొరకు వర్ణకంబునందును రాఁగా మూఁడు రూపంబులు. బహువచనంబున వనములకై వనమ్ములకై వనంబులకై ఈలాగే కొరకువర్ణకంబునందును రాఁగా ఆఱు రూపంబులు.

ప్ర.—దానికి పంచమియందు రూపంబు లేలాగు?

ఉ.—ఏకవచనంబున వనమునకంటె వనమ్మునకంటె వనంబునకంటె అని ఈలాగే వలన పట్టి వర్ణకంబులయందును రాగా మొమ్మిది రూపంబులు. బహువచనంబున వనములకంటె వనమ్ములకంటె వనంబులకంటె అని ఈలాగే వలన పట్టి వర్ణకంబులయందును రాగా మొమ్మిది రూపంబులు.

ప్ర.—దానికి షష్ఠియందు రూపంబు లేలాగు?

ఉ.—ఏకవచనంబున వనమునకు వనమ్మునకు వనంబునకు అని ఈలాగే లో లోపల యొక్క వర్ణకంబులయందును రాగా పండ్రెండు రూపంబులు. బహువచనంబున వనములకు వనమ్ములకు వనంబులకు అని ఈలాగే యొక్క లో లోపల వర్ణకంబులయందును రాగా పండ్రెండు రూపంబులు.

ప్ర.—దానికి సప్తమియందు రూపంబు లేలాగు?

ఉ.—ఏకవచనంబున వనమునందు వనమ్మునందు వనంబునందు ఈలాగే నవర్ణకంబునందు వనమున వనమ్మున వనంబున అని రాగా ఆఱు రూపంబులు. బహువచనంబున వనములయందు వనములందు వనమ్ములయందు వనమ్ములందు వనంబులయందు వనంబులందు అని ఆఱు రూపంబులు.

ప్ర.—వానిలో లాడాదిశబ్దంబులకు నేమి విశేషంబు?

ఉ.—లాజలు ఆక్షికలు హంసలు మొదలగు శబ్దంబులకు నన్ని విభక్తుల యందు బహువచనమే మాత్రమే గలదు. ఏచ్ఛోట్లకు మాద్యాద్యాగమంబులు లేవు.

ప్ర.—వానిలో తులాదిశబ్దంబులకు నేమి విశేషంబు?

ఉ.—తుల దర్భ చరిత్ర వధ అను నివి మొదలగువానికి ప్రథమైకవచన లోపము వచ్చును. తక్కిన విభక్తులయందు మాద్యాద్యాగమంబులు రావు.

ప్ర.—వానిలో వచ్చు లేనుంగుశబ్దంబు లెన్ని విధంబులు?

ఉ.—వససమంబులనియం కుశసమంబులనియం రెండు విధంబులు.

ప్ర.—వససమంబులకు కార్యంబులను రూపంబులు నేలాగు?

ఉ.—గచ్ఛము కల్పము అందము చేందము అనునవి మొదలగు వససమంబులకు వసశబ్దంబునకుఁబలెనే కార్యంబులును రూపంబులును గలుగు.

ప్ర.—కుశసమంబులకు కార్యంబులను రూపంబులనేలాగు?

ఉ.—గోడ మేడ ఇంటియ కన్నియ ముత్తెదువ ఇది మొదలగు కుశసమంబులకు కుశాదులకు వలెనే కార్యంబులను రూపంబులును గలుగు.

ప్ర.—వానిలోని యూంతంబులగు వససమంబులకును కుశసమంబులకు నేమి విశేషంబు?

ఉ.—వానికి నన్ని విభక్తులయందు నొకకపక్షంబున ఎకారము నొకక పక్షంబున నికారలోపము వ్యత్యయమగును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—మూత్తియము ముత్తెము మూల్యము అనివససమంబులకును కన్నియ కన్నెకన్య అని కుశసమంబులకు నుదాహరణంబులు.

ప్ర.—వానిలో దేశ్యంబులకు కత్తళాదిశబ్దంబులకును అవవాద్యవిశేషణంబగు నొక్కశబ్దంబునకును ఎక్కడెక్కడ నేమి విశేషంబు?

ఉ.—వానికి ఉకారంబు దక్కి తక్కిన మహాచ్ఛబ్దకార్యంబులు అక్కడక్కడ వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లెట్లు?

ఉ.—కత్తళదు కైరనిచేత పడిచెన్ వనమొక్కనిజాచెన్ అని ఈలాగున నుదాహరణంబులు.

ప్ర.—లోంపము మొదలగు శబ్దంబులకు నేమి విశేషంబు?

ఉ.—వానికి బహువచనంబులయందు నొక పక్షంబున మహ్యాద్యాగమంబులు లోపించి పూర్వమందన్న ఆకారమునకు దీర్ఘంబు వచ్చి

బోంపాలు బొంపాల బోంపాలచేత పాదాలు పాదాల పాదాలచేత అని ఈరీతిని రూపంబులు విశేషంబులు.

ప్ర.—ఆకారాంతామహచ్ఛబ్దాంబులకు నన్ని విభక్తులయందు నే కార్యంబు వచ్చును?

ఉ.—వానిలో నేకాక్షరంబులగు తత్సమశబ్దాంబులను దేశ్యంబులను దక్క తక్కినవాటికి నన్ని విభక్తులయందును హ్రస్వంబు వచ్చును.

ప్ర.—వానికి సన్నిటికి నేశబ్దాంబులకునువలె కార్యంబులును రూపంబులును వచ్చును?

ఉ.—వానికి తుదాదులకువలె కార్యంబులును రూపంబులును వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—హ్స్త హ్స్తలు హ్స్తను హ్స్తల హ్స్తచేత హ్స్తలచేత అని ఏకాక్షరతత్సమంబులకు నుదాహరణంబులు. నేడా నేడాలు నేడాను నేడాల నేడాచేత అని దేశ్యశబ్దాంబులకు నుదాహరణంబులు. వనిత వనితలు వనితను వనితల వనితచేత వనితలచేత అని తక్కినవానికి నుదాహరణంబులు.

ప్ర.—ఇకారాంతామహచ్ఛబ్దాంబులకు నెక్కడెక్కడ నేమేమివిశేషంబు?

ఉ.—వానికి ప్రథమైకవచనబహుపదమును బహూపచనమూలయందు న్నంతట 'న్ను కారంబు వచ్చును. సంబోధనమునందు దీర్ఘము వికల్పముగవచ్చును. ఆదాగమాగమంబులు రావు. తృతీయాద్యేకవచనంబులయందు హ్యాగమంబు రాదు.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—హరి గిరి భావి మోవి వాయులు గిరులు భావులు మోవులు ఓహరీ ఓగిరి ఓభావి ఓమోవి ఓహరిని గిరిని భావిని మోవిని హరిచేత గిరిచేత భావిచేత మోవిచేత అని ఈరీతిని నుదాహరణంబులు.

ప్ర.—వానిలో ఇకారాంతంబులగు సంస్కృతాంత్యంబులుగల తెను గుళ్లంబులకు నేమి విశేషంబు?

ఉ.—వానియొక్క ఉపాంత్యవర్ణంబునకు బహువచనంబున ఉకారంబు వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—బలిమి బలుములు కలిమి కలుములు చెలిమి చెలుములు మలికి ములు తలు ఇత్యాదులు.

ప్ర.—వానిలో డి లి టి వర్ణాంతంబులగు తెనుగుళ్లంబులకు నెక్కడ నేమి విశేషంబు?

ఉ.—వానియొక్క తుది నున్న ఇకారమునకు బహువచనంబులయందు లోపము వికల్పముగ వచ్చును. అప్పుడు డకారలకారములకు ళకార మును వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—పొడి పొట్ల పొదులు అంబలి అంబట్ల అంబలులు పెట్టి పెట్లు పెట్టలు అని యీలాగున నుదాహరణంబులు.

ప్ర.—ఆ లివర్ణాంతంబులలో టింట్యాదులకు విషయంబుగు కొడవలి మొద లగువానికిని మరికొన్నిటికిని ఏమి విశేషంబు?

ఉ.—వానికి బహువచనంబులయందు తుదనున్న లివర్ణమునకు బిందుపూర్వకంబుగూడినడకారము వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—కొడవలి కొడవండ్లు గుద్దలి గుద్దండ్లు రోకలి రోకండ్లు అటుకలి అటుకండ్లు పెండిలి పెండిండ్లు ఇవి మొదలయినవి యుదాహరణంబులు.

ప్ర.—వానిలో లువర్ణకమునీడ లువర్ణకం బెక్కడ వచ్చును?

ఉ.—మొసట్లలు ఇవి మొదలయిన కొన్నిచోట్ల వచ్చును.

ప్ర.—వానిలో సప్తమీ తృతీయార్థములయందు ఆకారం బెక్కడ వచ్చును?

ఉ—కొడవలి మొదలగు శబ్దములయొక్క టింట్యాదులకు వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణం బేలాగు?

ఉ—కొడవంటి యివి మొదలయినవి యుదాహరణంబులు.

ప్ర.—ఈకారాంతమహాదమహచ్ఛబ్దాబులకు నన్ని విభక్తులయందు నేమి విశేషంబు?

ఉ—వానిలో నేకాక్షరతత్సమశబ్దాబులును దేశ్యశబ్దంబులును దక్క తక్కిన వానికి నన్ని విభక్తులయందును హ్రస్వంబు విశేషంబు.

ప్ర.—వానికి రూపంబు లేలాగు?

ఉ.—వీకాక్షరంబులందు శ్రీ స్త్రీ ధీశబ్దములు. మొదలగువానికిని దేశ్యశబ్దంబులగు గాడీ లక్ష్మీ మొదలగువానికిని హ్రస్వశబ్ద నేకాశబ్దములకు వలెను తక్కిన సేనానీ తరుణీ శబ్దములు మొదలగువానికి గిరిశబ్దము నకువలెను రూపంబులు.

ప్ర.—ఈకారాంత మహాదమహచ్ఛబ్దాబులకు నన్ని విభక్తులయందు నేమి కార్యంబు వచ్చును?

ఉ—మహర్ణకముపలె ప్రథమైకవచనమునందు వచ్చు వ్యర్ణకమే యన్ని విభక్తులయందు శాగమంబుగా వచ్చును.

ప్ర.—వానిలో మహచ్ఛబ్దాబులకు నెక్కడ నేమి విశేషంబు?

ఉ.—ప్రథమైకవచనమునందు నొక టకంబున దువర్ణకమును సంబోధన ప్రథమైకవచనమునందు నొక టకంబున దువర్ణాదాగమంబులందు ఒకటకంబున వ్యర్ణాదాగమంబులను ఒకటకంబున ప్లుతమును విశేషంబు.

ప్ర.—వానికి రూపంబు లేలాగు?

ఉ.—మహచ్ఛబ్దాబులకు గురువు గురుడు గురువులు. ఓ గురుఁ ఓగురువా ఓగురుఁడ ఓగురుఁడా ఓగురు ఓగురువులారా అని ఈలాగే తక్కిన

రూపంబులును జూడఁదగినవి. అమవాచ్చబ్దాంబులకు ధేనువు ధేనువులం ధేనువ ధేనువా ధేనువులారా అని ఈలాగునే తక్కిన రూపంబులును జూడఁదగినవి.

ప్ర.—ఈకారాంతంబులకు తెనుఁగుశబ్దాంబులకు కార్యంబులును రూపంబులను నేలాగు?

ఉ.—మాము మాపు దాపు వీపు ఇవి మొదలగు నాశబ్దాంబులకు కుఁడాము లకుంబలె కార్యంబులును రూపంబులను వచ్చును.

ప్ర.—వీనిలోను నువర్ణాంతంబులకు నేమి విశేషంబు?

ఉ.—వానినువర్ణమునకు బహువచనంబులయందు కొన్నియెడల బిందుపూర్వక మైన ఉవర్ణకమును కొన్నియెడల లోపమును వచ్చును కొన్నియెడల రెండు రావు.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—కొలను కొలంకులు, కెలను కెలంకులు, మ్రాను మ్రాఁకులు. ఇవి నువర్ణమునకు ఉవర్ణము వచ్చుటకు నుదాహరణంబులు చేను చేలు మీను మీలు పేను పేలు. ఇవి నువర్ణమునకు లోపము వచ్చుటకు నుదాహరణంబులు మేను మేనులు కొను కొనులు వీను వీనులు రేను రేనులు గోను గోనులు ఇవి యీ రెండును రాకపోవుటకు నుదాహరణంబులు. ఇచట రేను గోను శబ్దంబులు రేఁగు గోఁగు అని కూడ వ్యవహరింపఁబడుచున్నవి. వానికి రేఁగు రేఁగులు గోఁగు గోఁగులు అని ఈలాగే తక్కినరూపంబులును జూడఁదగినవి.

ప్ర.—వానిలో రువర్ణ డువర్ణ లువర్ణ టువర్ణములను అంతమునందు గల శబ్దములకు నేమి విశేషంబు?

ఉ.—వాని రువర్ణ డువర్ణ లువర్ణ టువర్ణములకు లులవర్ణకంబులు పరంబు లగునపుడు ఉకారలోపమును ఆకేఫ డకారల కారములకు శకారమును వికల్పముగ వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—గోరు గోర్లు గోడలు ఏరు ఏర్లు ఏరులు క్రామ క్రాల్లు క్రాములు చేలు చేల్లు చేలులు చెట్టు చెట్లు చెట్టులు. అని ఈ లాగు నుదాహరణంబులు.

ప్ర.—వానిలో లావత్తుతో గూడిన లంవర్ణాంతంబులకు నేమి విశేషంబు?

ఉ.—వానికి లు ల వర్ణకంబులు పరంబులగునపుడు ల్లు వర్ణమునకు బిందు పూర్వకమైన దుకారమును ఆ దుకారముయొక్క ఉకారమునకు లోపమును వికల్పముగ వచ్చును

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—బిల్లు బిండ్లు బిండులు బిల్లుల బిండ్ల బిండుల బిల్లుల బిండ్లచేత బిండుల చేత బిల్లులచేత అని ఈలాగే ముల్లు కర్లు మొదలగునవి వానికి నుదాహరణంబులు.

ప్ర.—వానిలో దారాదులకు నేమి విశేషంబు?

ఉ.—వానితువ మున్న లు ల వర్ణకంబులు పరంబులగునపుడు బిందుపూతో గూడిన దుకారమును ఆదుకారముయొక్క ఉకారమునకు లోపమును నిత్యముగ వచ్చును. ఆపుడా లు ల వర్ణకములకు రు ర వర్ణకములు వికల్పముగ వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేవి?

ఉ.—ఆలు ఆండ్రు ఆండ్లు ఆండ్ర ఆండ్ర. ఈలాగే బీవరాలు కోడలు చెల్లెలు ఆల్లుండు వాండు పీడు విటకాండు. ఇవి మొదలగువానికిని రూపు బులం.

ప్ర.—వానిలో లంవర్ణకముమీంద తిరుగ లంవర్ణకం బెక్కడ వచ్చును?

ఉ.—లం వర్ణకము పూర్వవర్ణముతో సంశ్లిష్ట మగునపుడు కొన్నియెడల తిరుగ లంవర్ణకంబు వికల్పముగ వచ్చును.

ప్ర.—వానికినుదాహరణంబు లేలాగు?

ఉ.—పండ్లులు విండ్లులు మండ్లులు వీర్లులు. ఇవి మొదలయినవి కొన్నియెడలఁ జూడఁదగినవి.

ప్ర.—వానిలో మఱియుఁ బెక్కుడ నేమి విశేషంబు?

ఉ.—వానిలో కొన్నిటికి న అను విభక్తియందు ఉన్ అనేదానికి వికల్పముగ లోపమువచ్చి చేోటున చేోట అటున అట ఇటున ఇట ఎటున ఎట మీఁదన మీఁద డోరున డోర నడుమున నడుమును అని విశేషంబు.

ప్ర.—వానిలోఁ మఱియుఁ బెక్కుడ నేమి విశేషంబు?

ఉ.—టిం ట్యాదులకు విషయంబు లగువానికి పక్షమున, కృతీయార్థములయందు ఆకారంబు విశేషంబు.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—మింట కంట వింట మంట పంట. ఇవి మొదలయినవి యందాహరణంబులు.

ప్ర.—ఉకారాంతమహాదమహచ్ఛబ్దంబులకు నన్నివిభక్తులయందు నేమి విశేషంబు?

ఉ.—వానిలో దేశ్యశబ్దంబులును ఏకాక్షరతత్సమశబ్దంబులును దక్క తక్కిన వానికి హ్రస్వంబు విశేషంబు.

ప్ర.—హ్రస్వము వచ్చువానిలో మహచ్ఛబ్దంబులకు రూపంబు లేలాగు?

ఉ.—స్వయంభూ ఆత్మభూ మొదలగు మహచ్ఛబ్దంబులకు గురుశబ్దమునకు వలె రూపంబులు కరభోరు వర్షాభూ మొదలగు నమహచ్ఛబ్దంబులకు ధేనుశబ్దంబునకువలె రూపంబులు.

ప్ర.—హ్రస్వంబురాని దేశ్యశబ్దంబులకును రూపంబు లేలాగు?

ఉ.—హ్రస్వంబు రాని కాలూ మొదలగు దేశ్యశబ్దంబులకును ఏకాక్షరంబులగు భూశబ్దము మొదలగువాటికిని గౌడీశబ్దమునకువలె రూపంబులు.

ప్ర.—వానిలో భూశబ్దంబునకు నేలాగు రూపంబులు?

ఉ.—దానికి భువి యనునది ప్రకృతియుఁగాన దానికి విసర్గాంతంబు గల శబ్దమునకువలె రూపంబులు.

ప్ర.—ఋకారాంతశబ్దంబు లెన్నివిధంబులు?

ఉ.—అవి ధాత్రాదులు విధాత్రాదులు అని రెండు విధంబులు.

ప్ర.—అవి ధాత్రాదులకు రూపంబు లేలాగు?

ఉ.—వానియొక్క ఋకారంబునకు సన్ని విధిత్తులయందును సకారంబు వచ్చి దానికి హ్రస్వంబురాఁగా భ్రాతృ భ్రాతరులు కర్తృ కర్తరులు అని ఋకారములకు వలెనే రూపంబులు.

ప్ర.—విధాత్రాదులకు రూపంబు లేలాగు?

ఉ.—వానికి నొక షష్ఠంబున విధాత్రాదియగు విధాతృశబ్దమునకు వలెను ఒకషష్ఠంబున ఆకారాంత మహచ్ఛబ్దంబగు దేవశబ్దమునకు వలెను రూపంబులు.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—విధాత విధాతలు అనునవి మొదటిషష్ఠమునందును విధాతృండు విధాతృలు విధాతృని విధాతృ విధాతృనిచేత విధాతృచేత విధాతృనకు విధాతృనికి విధాతృనియందు విధాతృనందు అనునవి రెండవ షష్ఠమునందు నుదాహరణంబులు

ప్ర.—అజంతంబులలో నేశబ్దంబు లప్రసిద్ధంబులు?

ఉ.—ఓకారాంత ఐకారాంత ఔకారాంతంబు లప్రసిద్ధంబులు.

ప్ర.—ఐకారాంతంబగు రై శబ్దంబునకు రూపంబు లేలాగు?

ఉ.—దానికి సన్ని విధిత్తులయంబు నైకారంబు వచ్చి రో రోచేత అని ఋకారములకువలె రూపంబులు.

ప్ర.—ఓకారాంతంబగు గోశబ్దంబు మొదలయినవానికి రూపంబు లేలాగు?

ఉ.—వానికి సన్నివిధిత్తులయందును వృద్ధికము వచ్చి గోవు గోవులు అని ధేనుశబ్దంబునకువలెనె రూపంబులు.

ప్ర.—ఔకారాంతంబగు శ్లౌశబ్దంబునకు రూపంబు లేలాగు?

ఉ.—దానికి శ్లౌ శ్లౌచేక అని ఔకాదులకువలె రూపంబులం.

ఆజంతప్రకరణము సమాప్తము.

## హలంతప్రకరణము

ప్ర.—హలంతశబ్దంబు లెన్ని విధంబులం?

ఉ.—ఆగుణవద్గుణప్రవిష్టంబులు గుణవద్గుణప్రవిష్టంబులు ఉభయగుణప్రవిష్టంబు లని మూఁడు విధంబులం.

ప్ర.—వానికి నజంతంబులకు వలె మహాదమహద్భేదంబులును విభక్త్యాదికార్యంబులుం గలవా?

ఉ.—కలవు.

ప్ర.—ఆగుణవద్గుణప్రవిష్టంబులు తెనుఁగు విభక్తులను మందుగా నేలాగున నిలిచి యుండును?

ఉ.—సంస్కృత ప్రథమైకవచనాంతంబులతో సమంబులుగా నిల్చి యుండును.

ప్ర.—వానికి నన్ని విభక్తులయందును నేమి విశేషకార్యంబు వచ్చును?

ఉ.—వానితుద నున్న హల్లులకు నన్నిటికి నన్ని విభక్తులయందును ద్విత్వోత్వంబులు వచ్చును. దీర్ఘముమీఁదనున్న యీ హల్లులకే ద్విత్వము మాత్రము లొన్నియెడల రాదు.

ప్ర.—వానిలో ద్విత్వము గలవానికి ద్విత్వము లేనివానికి నేమి విశేషకార్యంబు?

ఉ.—ద్విత్వము గలవానికి ప్రథమైకవచనలోపము వచ్చును. ద్విత్వము లేనివానికి ప్రథమైకవచనలోపము రాదు.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—ఇంద్రశిత్తు భూధృత్తు ఉపానత్తు విరాట్టు కపర్ది మరుత్తు ఇవి మొదలయినవి ద్విత్వమగలవానికి నుదాహరణంబులు. ప్రశాసుడు భగవానుడు హనుమానుడు ఇవి మొదలయినవి ద్విత్వము రానివానికి నుదాహరణంబులు.

ప్ర.—గుణవద్దణప్రవిష్టంబులు కెనుంగు విధిక్తులకు ముందుగా నేలాగున నిల్చి యుండును?

ఉ.—సంస్కృత ద్వితీయైకవచనాంతంబులతో సమంబుగా నిల్చి యుండును.

ప్ర.—వానికి కార్యంబులను రూపంబులు నేలాగ?

ఉ.—వానికి సజంతంబులకు బలె మహత్వామహత్వభేదముచేత దుర్వర్ణక మువర్ణకాదికార్యంబులును రూపంబులును వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—ఆపడ్వాహము ఆనడ్వాహములు గుణవంతుడు గుణవంతులు ఇత్యాదులుదాహరణంబులు.

ప్ర.—ఉభయగణప్రవిష్టంబు లేలాగున నుండును?

ఉ.—అగుణవద్దణప్రవిష్టంబులవలెను గుణవద్దణప్రవిష్టంబువలెను నుండును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—హనుమానుడు హనుమంతుడు భగవానుడు భగవంతుడు ఋత్విక్కు ఋత్విజుడు ఇత్యాదులుదాహరణంబులు.

ప్ర.—వాలంతంబులలో నెక్కడ వాల్లుపు లోపంబు వచ్చును?

ఉ.—ప్రయోగవ్యతిరిక్తంబులయిన సకారాంతంబులకును మఱి కొన్నిటికిని తుదనున్న వాల్లుప మన్ని విధిక్తులయందును వికల్పముగా లోపము వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—తేజము తేజస్సు మనము మనస్సు శిరము శిరస్సు ధనువు ధనుస్సు ఆయువు ఆయుస్సు ఇత్యాదులు ప్రయోగవ్యతిరిక్తంబులయిన సకారాంతంబు

లకు నుదాహరణంబులు. జగము జగత్తు ఇత్యాదు లన్యంబులకు నుదాహరణంబులు.

ప్ర.—ఆత్మన్ శబ్దంబునకును ఇమనంతంబులయిన మహిమాది శబ్దంబులకును రూపంబు లేలాగు?

ఉ.—వానియొక్క తుదనున్న ఆన్ అనేదానికి నన్ని విభక్తులయందు నొక పక్షంబున ఆకారంబు వచ్చి కుఱాదులకు పరమై మఱియొక పక్షంబున హ్రస్వంబువచ్చి వనశబ్దంబునకు వలెను రూపంబులు.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—ఆత్మ ఆత్మలు మహిమ మహిమలు, గరిమ గరిమలు లఘిమ లఘిమలు అని మొదటి పక్షమునందును, ఆత్మము మహిమము గరిమము లఘిమము అని రెండవపక్షమునందు నుదాహరణంబులు. ఈ పక్షమునందు ఆత్మన్ శబ్దమునకు మహాశ్వవిషయే చేత ఆత్ముఁడు ఆత్మునిచేత అనియును రూపంబులు గలవు.

ప్ర.—రాజన్ శబ్దంబునకు రూపంబు లేలాగు?

ఉ.—దానియొక్క ఆన్ అనేదానికి ఉకారంబు వచ్చి రాజు రాజులు రాజుచేత అని కుఱాదులకు పరమై రూపంబులు.

ప్ర.—అస్మచ్ఛబ్దార్థకంబగు నా అను శేష్యశబ్దంబునకును దానికి పరంబులుగా వచ్చు విభక్తులకును ఎక్కడెక్కడ నేమి విశేషంబులు?

ఉ.—దానికి ప్రథమయందు వికారమును దాని నకారంబునకు బహువచనంబులయందు మకారమును దానికి పరంబులుగా నున్న ప్రథమైకవచన బహువచనంబులకు క్రమంబుగా నుమ అను పర్ణకంబులను ద్వితీయైకవచనంబులకు క్రమముగాను మ మ్మ అను పర్ణకంబులను ఆవ్యక్తు దానికి హ్రస్వమును ఆదేశంబులుగ వచ్చును తృతీయాది బహువచనంబులయందు లాగమంబు రాదు.

ప్ర.—దానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—నేను మేము నను నన్ను మము మమ్ము నాచేత మాచేత అని యీలాగున నుదాహరణంబులు.

ప్ర.—యెవ్వచ్ఛబ్దార్థకంబగు నీ అను దేశ్యశబ్దంబునకు దానికి పరంబులుగా వచ్చునవిభక్తులకు నెక్కడ నేమి విశేషంబులు?

ఉ.—దానినకారంబునకు బహువచనంబులయందు వుకారమును దానికి పరంబులుగా వచ్చు ప్రథమైకవచన బహువచనంబులకు క్రమంబుగా వు రు అను వర్ణకంబులను ద్వితీయైకవచన బహువచనంబులకు క్రమంబుగాను ము మ్ము అను వర్ణకంబులును ఆపుడు దానికి హ్రస్వమును ఆదేశంబులగ వచ్చును. షష్ఠియందు కి వర్ణకంబును తృతీయాది బహువచనంబులయందు లాగమంబును రావు.

ప్ర.—దానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—నీవు మీరు నిను నిన్ను మిమ్ము మిమ్ము నీచేత మీచేత నీకొరకు మీకొరకు షష్ఠియందు నీకు మీకు అని యుదాహరణంబులు.

ప్ర.—ఆత్మన్ శబ్దార్థకంబగు తా అను దేశ్యశబ్దంబునకు నెక్కడెక్కడ నేమి విశేషంబు?

ఉ.—దానికి పరంబులగు ప్రథమాద్వితీయాసంబంధులైన నేకవచన బహువచనంబులయందు క్రమంబుగా నస్మద్యుష్మచ్ఛబ్దంబులకు వలెను తృతీయాదివిభక్తులయందు దానికి హ్రస్వమును వచనద్వయంబునందు క్రమముగా నకారమకారంబులును వచ్చును.

ప్ర.—దానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—తాను తారు తను తన్ను తము తమ్ము తనచేత తమచేత తనకొరకు తమకొరకు ఇత్యాదు లుదాహరణంబులు.

ప్ర.—ఉభయార్థవాచకంబై నిత్యబహువచనాంతంబగు మన అను దేశ్యశబ్దంబునకు నేమేమివిశేషంబులు?

ఉ.—దానికి ప్రథమాబహువచనంబునందు ము పర్ణకమును ద్వితీయాబహు
వచనంబునందు ల పర్ణకమును తక్కిన బహువనంబులందు లాగమా
భావమును విశేషంబులం.

ప్ర.—దానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—మనము మనల మనచేత మనకొరకు ఇత్యాదు లుదాహరణంబులం.

ప్ర.—అచ్చులెనుఁగుశబ్దంబులందు నేలాటి వాలంతము లున్నవి?

ఉ.—కొన్ని ఉకారాంతేకారాంతంబు లంత్యపర్ణము లోపించి ప్రథమైక
వచన బహువచనమాత్రాన వాలంతంబులుగా నున్నవి.

ప్ర.—దానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—కవిదరచి చన్గుడిచి కల్ద్రావి విల్పూని చేర్వాటి గోర్మోపి
ఇత్యాదులను పండిర్షపసి అంబర్షగాచి ఇత్యాదులం నుదాహరణం
బులు.

వాలంతప్రకరణము సమాప్తము.

ఇది శబ్దపరిచ్ఛేదము.

# కారకాదిపరిచ్ఛేదము

ప్ర.—కారకాదిపరిచ్ఛేదమునందు నెన్ని ప్రకరణంబులు గలవు?

ఉ—విభక్తిప్రకరణం బనియుం సమాసప్రకరణం బనియుం మిశ్రప్రకరణం బనియుం మూఁడు ప్రకరణంబులు గలవు.

## విభక్తిప్రకరణంబు

ప్ర.—విభక్తిప్రకరణం బనఁగా నేలాంటిది?

ఉ—విభక్తులకు నర్థమును నెలుపుటయును వానికి వ్యాఖ్యానమును నెలుపుటయును విభక్తిప్రకరణం బనఁబడును.

ప్ర.—ఏయే యర్థములందు నేయే విభక్తి వచ్చును?

ఉ—సామాన్యార్థమునందును సంబోధనమునందును ప్రథమయగును, కర్మార్థమునందు ద్వితీయయుం, కర్తృకరణార్థములయందు తృతీయయుం, సంప్రదానార్థమునందును నాదర్థ్యమునందును, చతుర్థియును అపాదానార్థమునందు పంచమియును, సంబంధార్థమునందు షష్ఠియుం, అధికరణార్థమునందు సప్తమియుం వచ్చును.

ప్ర.—తూర్చి ద్వితీయ యేయర్థమునందు వచ్చును?

ఉ.—కర్మప్రవచనీయార్థమునందు వచ్చును. దానికి జపమంగూర్చి వర్షించెను అనునిది మొదలయినవి యుదాహరణంబులు.

ప్ర.—తో తోడ అనే తృతీయ లేయర్థమునందు వచ్చును?

ఉ.—సహార్థమునందు వచ్చును. దానికి పుత్రునితోడఁ దండ్రి వచ్చెను అను నిది మొదలయినవి యుదాహరణంబులు.

ప్ర.—చట్టి యను పంచమి యెక్కడ వచ్చును?

ఉ.—గుణరూపమగు హేతువును బెప్పుశబ్దంబుమీఁద వచ్చును. దానికి జ్ఞానమంబట్టి ముక్తుండు, కార్యమంబట్టి బద్ధుండు ఇవి మొదలయిన యందాహారణంబులు.

ప్ర.—కంటె అనుపంచమి యెక్కడ వచ్చును?

ఉ.—అన్యార్థకంబులు సమీపార్థకంబులు దిగ్వాచకంబులు మొదలగు శబ్దంబులతో సన్వయించు శబ్దంబులమీఁద వచ్చును. దానికి ఘటంబుకంటె సన్వయంబు ఘటంబు; ఓరికంటె చేయవ పనంబు, గ్రామముకంటె దూరపు నగరంబు ఇవి మొదలగునవి యందాహారణంబులు.

ప్ర.—లో లోపల అను షష్ఠులు ఏ యర్థమునందు వచ్చును?

ఉ.—ఒకగుంపునుండి యొక వస్తువును వేఱుపఱచి చెప్పుటయందు వచ్చును. దానికి ఆవులలో నల్లావు పాలిచ్చును. భృత్యులలోపల రంగఁడు సమర్థుడు ఇవి మొదలయినవి యందాహారణంబులు.

ప్ర.—విషయనిమిత్తాది సప్తములు ఏ యర్థమునందు వచ్చును?

ఉ.—విషయనిమిత్తాద్యర్థములయందు వచ్చును. వాటికి ఈశ్వరవిషయము భక్తి, చర్మమునిమిత్తము పులిని జంపెను, గొల్లఁ డావును పితుకంగ వచ్చెను అని యందాహారణంబులు.

ప్ర.—విభక్తులకు వ్యత్యాస మేలాటివి?

ఉ.—ఒక విభక్తి తనచోటు విడిచి మఱియొకచోట వచ్చుట విభక్తి వ్యత్యాసము.

ప్ర.—ప్రథమ తనచోటు విడిచి మరి యేచోట వచ్చును?

ఉ.—ద్వితీయార్థమునందు వర్తింపుచున్న జడవాచకంబులమీఁద వచ్చును.

ప్ర.—దానికి నుదాహారణంబు లేలాగు?

ఉ.—రథమెక్కెను, వనముచొచ్చెను ఇవి మొదలయినవి యందాహారణంబులు.

ప్ర.—ద్వితీయ తనచోటు విడిచి మరి యెక్కడ వచ్చును?

ఉ.—జడవాచకంబులమీఁద తృతీయార్థములయందు వచ్చును.

ప్ర.—దానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—హేతిని సరికెను ఇది తృతీయార్థమునందును - ద్వారక నున్నవాడు ఇది సప్తమ్యర్థమునందును ద్వితీయవచ్చుటకు నుదాహరణంబులం.

ప్ర.—మరియేనిభక్తులు వ్యత్యాసముగా వచ్చును?

ఉ.—అన్ని విభక్తులు నొక్కొక్క దిక్కున వ్యత్యాసముగా వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—దేవుడు శాపు వరమిచ్చెను. ఇచ్చట చతుర్థ్యర్థమునందు షష్ఠీ విరమున గురుపాదుకలు వహించిరి. ఇచట తృతీయార్థమునందు సప్తమి. హేతి సరికెను. ఇచటతృతీయార్థమునందు ద్వితీయ. గొల్లడు వని మేఁగెను. ఇచట షష్ఠ్యర్థమునందు ప్రథమ. సుఖముండెను ఇచట తృతీయార్థమునందు ప్రథమ. ఈలాగే తక్కినవానికి ప్రయోగములు తెలియఁదగినవి.

ఇది విభక్తిప్రకరణము.

## సమాసప్రకరణము

ప్ర.—సమాసప్రకరణం బనఁగా నేలాటిది?

ఉ.—సమాసంబు లనువానికి వచ్చుకార్యంబులను దెలుపుట సమాసప్రకరణంబు.

ప్ర.—సమాసం బనఁగా నేది?

ఉ.—అనేకపదములు కలసి యొకపదముగా నాట సమాసంబు.

ప్ర.—సమాసంబు లెన్ని విధంబులం?

ఉ.—ద్వంద్వసమాసం బనియం, కర్మధారయసమాసంబనియం, తత్పురుషసమాసం బనియం, ద్వంద్వసమాసంబనియం, బహువ్రీహిసమాసం బనియం, ఉప మానసమాసంబనియం, ఉత్తరపదలోపసమాసంబనియం, పూర్వకసమాసం బనియం, మధ్యమసమాసం బనియం లొమ్మిది విధంబులం.

ప్ర.—ద్విగుసమాసం బెన్ని విధంబులు ?

ఉ.—ఏకవచనాంతద్విగు వనియును బహువచనాంతద్విగు వనియును రెండు విధంబులం.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు ?

ఉ.—ఇరుదెన ఇరుగెడ ఇరువంక ముచ్చిచ్చు ముక్కాల ముప్పన్నె ముబ్బాస్థ మూర్ఖోవ - ఇవి ఏకవచనాంత ద్విగువులు. ముజ్జగంబులు ముల్లోకంబులు పలుదెసలు-ఇవి బహువచనాంత ద్విగువులు.

ప్ర.—కర్మధారయంబునకు నుదాహరణంబు లేలాగు ?

ఉ.—చిగురుటాకులు కణుతుట్టములు పండువెన్నెల పల్లగలువ తెల్లదమ్మి పల్లనివాడు పల్లనియది ఇవి కర్మధారయసమాసంబులు.

ప్ర.—తత్పురుష సమాసంబునకు నుదాహరణంబు లేలాగు ?

ఉ.—మల్లెపువ్వు కోకచెరుగు మామిడిచిగురు పట్టుపుట్టము నెలతక్కువవాడు దొంగపలుకు మాటనేర్పరి ఇవి తత్పురుషసమాసంబులు.

ప్ర.—ద్వంద్వసమాసంబునకు నుదాహరణంబు లేలాగు ?

ఉ.—తల్లిదండ్రులు అన్నదమ్ములు అత్తమామలు కాయగూరలు ఇవి ద్వంద్వ సమాసంబులం.

ప్ర.—బహువ్రీహిసమాసంబు లేలాటివి ?

ఉ.—ఆలరువిల్తుడు కన్నవిల్తుడు ముక్కంటి చలివెలంగు వేడివెలంగు ఇవి బహువ్రీహిసమాసంబులు.

ప్ర.—శిష్టమాన సమాసంబు లేలాటివి ?

ఉ.—పుడుమోవి చిగురుమోవి ఇవి యుపమానసమాసంబులం.

ప్ర.—ఉత్తరపదలోప సమాసంబు లేలాటివి ?

ఉ.—జివ్వాదివెట్టి చనుబాలరామక్క వంటలరంగమ్మ ఇవి యుత్తరపదలోప సమాసంబులు.

ప్ర.—రూపకసమాసంబు లేలాటివి ?

ఉ.—కేలుఁదిప్పి మోముఁదామర కైదిగురు మోవిపంపు మైఁదీఁగె చెక్కు-
టద్దము కన్నుగలువ కొనమిన్ను ఇవి రూపకసమంబులం.

ప్ర.—మతుప్పసాసంబు లేఁటివి?

ఉ.—కావిమొల్ల పలపుగంధపుపొడి ఇవి మతుప్పసాసంబులం.

ప్ర.—ఈ సమాసంబు లొక్కొక్కటి రొన్ని విధంబులు?

ఉ.—సమాసకం బనియుం మిశ్రసమాసకం బనియుం రెండేసివిధ: బులు.

ప్ర.—సమాసకం బనఁగా నేమి?

ఉ.—రెండుగుపదములు మాత్రము గలసినది సమాసకంబు.

ప్ర.—అది రొన్ని విధంబులు? వానికి నుదాహరణంబు లేఁగాన?

ఉ.—లుక్సమాసంబనియుం అలుక్సమాసంబనియుం రెండు విధంబులం. అందులో
కైదువదారి రాచిపట్టి రాకొమరుఁడు. ఇది లుక్సమాసంబునకును
పుష్వలలోఁట డోరఁబంది ఇది యలుక్సమాసంబునకును నుదాహరణం
బులం.

ప్ర.—మిశ్రసమాసం బనఁగా నేది? దానికి నుదాహరణం బేది?

ఉ.—సంస్కృతశబ్దములు రెండుగు శబ్దములు గలసినది మిశ్రసమాసంబు.
దానికి పద్మాకరపు తావిచెలువు పద్మైశ్వర్యలక్ష్మిచెలువ గట్టుదొరపట్టి
రామణీయకము అని యుదాహరణంబులం.

ప్ర.—సంస్కృతపదములను రెండుగుపదములును గలిపేది కర్మధారయసమా
సమునందు నేఁటి యూంధ్రపదములుగలుగును? దానికి నుదాహర
ణంబు లేఁటివి?

ఉ.—ఆరక్షరములవరకు రెండుగుపదము కర్మధారయమునందు గలియును.
వేడినయూళ్ళంబులు వాడిబాణంబులు కలికిచూపుగన్యలు వేయుత్త
వీరఘటవర్గంబులు అని యుదాహరణంబులం.

ప్ర.—ఈ సమాసంబుల నాశ్రయించుకొని యే కావ్యంబులు వచ్చును?

ఉ.—కొన్నియెడల సమాసాంతకార్యంబులును గొన్నియెడల టింట్యాదివికారంబులును వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేవీ?

ఉ.—ఆలరువిల్తుఁడు కమ్మవిల్తుఁడు ఇచట కకారము వాలుగంటి ఇచట బిందు యుక్తికారము కమ్మిచూలి ఇచట ఇకారము నలువ ఇచట వ్రస్వము ఈలాటివి సమాసాంతవిధులు మేటిమునిరాజా. బ్రహ్మడంటపుకైదువ మొక్కంటిపండులు తెలివమ్మికంటికామిని పుట్టినింటిసంపదపెంపు అత్తింటిసౌభాగ్యలక్ష్మిసొంపు కలువకంటికటాక్షపుంగపుంగవులు ఇట్టి యెడల టింట్యాదివికారంబులు. ఇవి సంధిపరిచ్ఛేదమునందు చెప్పఁ బడినవి.

ప్ర.—సమాసాంత యుకారమునకు రవర్ణం బెక్కడ వచ్చును?

ఉ.—మాత్రాప్రకృతిభావమ్ అనునిది మొదలగు ద్వంద్వసమాసములందు పూర్వ పదాంతమునందున్న యుకారమునకు వచ్చును.

ప్ర.—సమాసమునందు షష్ఠి ద్వితీయవలె నెక్కడ నుండును?

ఉ.—కర్మధారయసమాసమునందు ఒక షష్ఠ్యంత పష్ఠి ద్వితీయవలె నుండును. దానికి దేవునిగుణములు దేవుగుణములు ముద్దులపడతి కలుములపడతి అని యుదాహరణంబులు.

ప్ర.—ఆ ఈ ఏ అను దేశ్యశబ్దంబు లేసమాసంబునందు కాము వ్రస్వమును బొంది పైవర్ణమునకు వికల్పముగా ద్విత్వమును గలుగఁ జేయును?

ఉ.—కర్మధారయసమాసమునందు సా కల్పము లా కార్యము సాలాగునఁ గలుగఁజేయును. దానికి ఆక్కాలము ఆకాలము ఇక్కాలము ఈకాలము ఎక్కాలము ఏకాలము అని యుదాహరణంబులు.

ఇది సమాసప్రకరణము.

## మిశ్రప్రకరణము

ప్ర.—మిశ్రప్రకరణం బనఁగా నేలాటిది?

ఉ.—లింగంబులం స్త్రీప్రత్యయములను తద్ధితప్రత్యయములను విశేషణ పదములకు గలిగియుండు విశేషంబులును మొదలగువానిని దెలియఁ జేయునది మిశ్రప్రకరణంబు.

ప్ర.—తత్పురుషశబ్దంబుల కెన్ని లింగంబులు?

ఉ.—పుంలింగ మనియుం స్త్రీలింగ మనియుం నపుంసకలింగ మనియుం మూఁడు లింగంబులు.

ప్ర.—వానిలో పుంలింగంబు లేవి? స్త్రీలింగంబు లేవి? నపుంసకలింగంబు లేవి?

ఉ.—దేవుఁడు గురుఁడు మొదలయిన మహాచ్ఛబ్దంబులు పుంలింగంబులు. పతివ్రత వధువు యిది మొదలయినవి స్త్రీప్రత్యయాంతంబులై పెద్దనవి స్త్రీలింగంబులు; లత మూలతి ధేనువు ఇవి మొదలయినవి ఆస్త్రీప్రత్యయాంతంబులై పెద్ద స్త్రీలింగంబులు, వనము వారి వధువు ఇవి మొదలయినవి నపుంసకంబులు.

ప్ర.—తద్భవశబ్దంబుల కెన్ని లింగంబులు?

ఉ.—వానికిని మూఁడు లింగంబులు.

ప్ర.—వానికి నుదాహరణంబు లేవి?

ఉ.—చందురుఁడు జాతర సుద్రవము ఇత్యాదులు సంస్కృత తద్భవంబులకు మూఁడులింగంబులకు క్రమముగ నుదాహరణంబులు. జముఁడు జడ పవడము ఇత్యాదులు. ప్రాకృతతద్భవంబులకు మూఁడు లింగంబులకు క్రమముగ నుదాహరణంబులు. జముఁడు జడ పవడము ఇత్యాదులు ప్రాకృతతద్భవంబులకు మూఁడు లింగంబులకు క్రమముగ నుదాహరణంబులు.

ప్ర.—దెనుఁగుశబ్దంబుల కెన్ని లింగంబులు?

ఉ.—స్త్రీలింగ నపుంసకలింగంబులు రెండు.

ప్ర.—వానికి నుదాహరణంబు లేవి?

ఉ.—గోడ మేడ నవలా నేడా తావి దావి మోపు దాపు దీపు ఇత్యాదులు స్త్రీలింగంబులు అందము చందము గుజ్జము పల్లరు ఇత్యాదులు నపుంసకలింగంబులు.

ప్ర.—స్త్రీప్రత్యయంబు లనఁగా నేవి?

ఉ.—స్త్రీలింగమునకు సూచకంబులగు వర్ణకంబులు స్త్రీప్రత్యయంబులు.

ప్ర.—స్త్రీప్రత్యయంబులు వేనికి వచ్చును?

ఉ.—స్త్రీలింగంబులగు తక్కినశబ్దంబులమీఁద సంస్కృతమునుఁ బెట్టఁబడియున్న స్త్రీప్రత్యయంబులు వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబులు ఏవి?

ఉ.—శరచ్ఛంద్రిక శాపహారిణి పాలేరు శాంచీరమాపవాహిని పరదేవతకకల జగద్విధాయిక ఇత్యాదు లుదాహరణంబులు.

ప్ర.—ఆంధ్రశబ్దంబులమీఁద స్త్రీప్రత్యయంబు లేవి వచ్చును?

ఉ.—వానికిమీఁద ఆ ఇ ఉ అనే ఈ మూఁడున్ను వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేవి?

ఉ.—కావు కావి కామ గౌర గౌరి గౌరు మూక పడి తూము ఇత్యాదులుదాహరణంబులు.

ప్ర.—తద్ధితప్రత్యయంబు లనఁగా నేకాంటివి?

ఉ.—ప్రయోగసౌకర్యార్థముగా శబ్దంబులమీఁద వచ్చు దిదు తన క ఇంచు అను వర్ణకంబులు తద్ధితప్రత్యయంబులు.

ప్ర.—ది వర్ణకం బెక్కడ వచ్చును?

ఉ.—సంబంధార్థమునందు వచ్చును. దానికి ఆంబది అమ్మది మేఁకది పులిది దేవునిది రాజుది ఇత్యాదు లుదాహరణంబులు.

ప్ర.—దు అనే వర్ణకం బెక్కడ వచ్చును?

ఉ.—నీ నా తా అను దేశ్యశబ్దములమీఁద సంబంధార్థమునందు వచ్చును. దానికి నీదుసొమ్ము నాదుకీర్తి తనదుమహిమ అని యుదాహారణంబులు.

ప్ర.—తన అనువర్ణకం లెక్కడ వచ్చును?

ఉ.—స్వప్రత్యయార్థమునందు వచ్చును. దానికి దొరతనము పెద్దతనము చిన్నతనము అని యుదాహారణంబులు.

ప్ర.—క వర్ణకం లెక్కడ వచ్చును?

ఉ.—నామంబులమీఁద స్వార్థమునందు వచ్చును. అపుడు దానిక్రింది వర్ణమునకు నుత్వమున్నువచ్చును. దానికి నెలఁత నెలఁతుక పొలఁతి పొలఁతుక వాల్గంటి వాల్గంటుక గొంతి గొంతుక ఇత్యాదు లుదాహారణంబులు.

ప్ర.—ఇందు వర్ణకం లెక్కడ వచ్చును?

ఉ.—సమీపమునందున్న వస్తువును జెప్పుచున్న ఈ అను దేశ్యశబ్దమునకు సప్తమ్యర్థమునందు నాదేశముగ వచ్చును. దానికి ఇందు భూమిందెఁ ఇందు శయనిందెఁ అని యుదాహారణంబులు.

ప్ర.—విశేషణవచనంబు లేలాగు నుండును?

ఉ.—విశేష్యశబ్దంబులతో సమంబులైన లింగవచనవిభక్తులతోఁ గూడి యుండును. దానికి దేవుఁడు రక్షకుఁడు పనిత గొఱ్ఱాంగి వనము రమణీయమము అని యుదాహారణంబులు.

ప్ర.—ఏవిశేషణంబులకు భిన్నలింగము గలదు?

ఉ.—అస్త్రీవ్యక్తిని జెప్పు స్త్రీ లింగవిశేషణంబులకు నపుంసకలింగమును గలదు. వానికి శరచ్చంద్రిక మనోహర మనోహరము అని యుదాహారణంబులు.

ప్ర.—ఏ విశేషణంబులకు విభక్తి గలదు?

ఉ.—మవ్యంతవిశేషణంబులకు ప్రథమ గలదు. దానికి సర్వరక్షకుడు దేవుడ శాస్త్రికుడు ఇత్యాదు లుదాహరణంబులు.

ప్ర.—వివిశేషణంబులను భిన్నవచనమును గలదు?

ఉ.—కొన్ని బహువచనాంతవిశేషణములకు నేకవచనమును గలదు. వానికి ఇంపైన జవరాండ్రు సొంపైన సిరులు అని యుదాహరణంబులు.

ప్ర.—విశేషంబులగు వర్తమానార్థక క్రియాశబ్దములమీద నేమి వచ్చును?

ఉ.—వానిమీద చు వర్ణకమును ఉన్న ఆనే అనుబంధకమును వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—పోషింపు జయింపు రంజింపు ఇవి సంస్కృత క్రియలు. చేయు మ్రొక్కు చూచు ఇవి దేశ్యక్రియలు. వర్తమానకాలమును శాశ్వతమున్న ఈ క్రియాశబ్దములమీద చు వర్ణకమును ఉన్న ఆనే అనుబంధమును వచ్చి పోషింపుచున్నవాడు జయింపుచున్నవాడు రంజింపుచున్న వాడు చేయుచున్నవాడు మ్రొక్కుచున్నవాడు చూచుచున్న వాడు అని యీలాగు నుదాహరణంబులు.

ప్ర.—విశేషంబులగు ప్రతిషేధార్థక క్రియాశబ్దంబులమీద నేమి వచ్చును?

ఉ.—వానికి అక్వమును ని వర్ణకమును వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—పోషింపనివాడు జయింపనివాడు రంజింపనివాడు చేయనివాడు మ్రొక్కనివాడు చూడనివాడు అని యీలాగు నుదాహరణంబులు.

ప్ర.—విశేషంబులగు భూతార్థక క్రియాశబ్దంబులమీద నేమి వచ్చును?

ఉ.—వానికి ఇక్వమును న వర్ణకమును వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—పోషించినవాడు రంజించినవాడు జయించినవాడు మ్రొక్కినవాడు చూచినవాడు అని యీలాగు నుదాహరణంబులు.

ప్ర.—కర్తాద్యర్థములను భూతార్థమును జెప్పుచున్న విశేషణక్రియాశబ్దంబులమీఁద నేమి కార్యంబు వచ్చును? అపుడు కర్తాదులకును కర్తకు న్నేవిధక్తి వచ్చును?

ఉ.—వానిమీఁద మున్నటివలె ఇత్వమును సవర్ణకమును వికల్పముగ వచ్చును. అప్పుడు కర్తాదులకును కర్తకును ప్రథమ వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—నీవు నులించిన రాజు అని యుదాహరణము. నీచేత నులింపఁబడిన రాజు అని యర్థము. ఈలాగే నీవు ప్రహరించిన ఖడ్గము నీవు గోవునిచ్చిన బ్రాహ్మణుఁడు నీవు భూలుగోసిన చెట్టు నీవు భుజించిన చోటు అని కరణాదులయందు నుదాహరణంబులు. ఈలాగే ప్రతిషేధార్థము నందును నివర్ణాదులు వచ్చి నీవు నులింపని రాజు అనియందును గలదు.

ప్ర.—సా నీ అను దేశ్యశబ్దవిశేషణంబులకు నేమి విశేషకార్యంబులు?

ఉ.—ఏకవచనమునందు క్రమముగ ఇకారాంతంబులకు నివర్ణక వివర్ణక మూలను బహువచనమునందు వన్నిటికిం గ్రమముగ' ము దు పర్ణకములను సు వు ము ము వివర్ణకంబులు పరంబులగునపుడు వానికి నకార మును వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—నేను కవిని నీవు కవివి. నేను భక్తుఁడను నీవు భక్తుడవు. నేను విభును నీవు విభువు మేము కవులము మీరు కవులరు మేము భక్తులము మీరు భక్తులరు మేము విభులము మీరు విభులరు అని ఈలాగు నుదాహరణంబులు.

ప్ర.—విశేషణ విశేష్యంబుల లేలాగున ప్రయోగించవలెను. వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—వ్యవహితములుగా ప్రయోగించవలెను. దానికి ధర్మపాలుఁడు బ్రోచెఁ

పార్థివుఁడు మిమ్ము శిష్టరక్షకుఁడు గాఁచే దేవుండు మమ్ము అని ఈ లాగు నుదాహరణంబులు.

ప్ర.—తెనుఁగునందు నేఁటి పదములను ప్రయోగించవలెను?

ఉ.—మిక్కిలి ప్రసిద్ధార్థకంబు లయిన పదములను ప్రయోగించవలెను.

ప్ర.—తెనుఁగునందు నేఁటి సంస్కృతపదములకు ప్రయోగము లేదు?

ఉ.—అవ్యయములకును సుబంతతిఙంతములకును క్త్వాప్రత్యయాంతములకును తుమున్ ప్రత్యయాంతములకును ప్రయోగము లేదు.

ప్ర.—అవి యేలాటివి?

ఉ.—చిరాయ చిరస్య ఇత్యాదు లవ్యయంబులు. దేవ దేవం దేవేన ఇత్యాదులు సుబంతములు. భవతి విధత్తే ఇత్యాదులు క్త్వాతిఙంతంబులు. కృత్వా భోక్త్వా ఇత్యాదులు క్త్వాప్రత్యయాంతంబులు. కర్తుం భోక్తుం ఇత్యాదులు తుమున్ ప్రత్యయాంతములు.

ప్ర.—అవ్యయాదులకు నెక్కడ ప్రయోగము గలదు?

ఉ.—సంస్కృతవాక్యమును అనుకరిందునపుడు గలదు. దానికి 'నమస్తే దేవాయనమోనమ' యని బలికెన్ 'ధర్మస్యనాయ' యనిబలికెన్ అనియుం దాహరణంబులు.

ప్ర.—అనుకరణముఁ జెప్పుచున్న అను శబ్దము బరంబగునపుడు నమశ్శబ్దము మొదలయిన శబ్దములయొక్క విసర్గకును అహమాదిశబ్దముల యొక్క మకారమునకును ఏవి వచ్చును?

ఉ.—ఆ విసర్గకు లోపమును ఆ మకారమునకు ద్విత్వమును వచ్చును. వానికి నమోనమ యని ధర్మస్యనాయ యని అహమ్మని కిమ్మని ఇత్యాదు లుదాహరణంబులు.

ఇది మిశ్రప్రకరణము.

## క్రియా పరిచ్ఛేదము

ప్ర—క్రియాపరిచ్ఛేదమునందు నెన్ని ప్రకరణంబులు కలవు?

ఉ—క్రియాప్రకరణంబు కర్తృపురుషప్రకరణంబు కారయితృపురుష-ప్రకరణంబు కర్మపురుషప్రకరణంబు విశేషప్రకరణం బని యైదు ప్రకరణంబులు కలవు.

### క్రియాప్రకరణము

ప్ర—క్రియ నెన్ని విధంబులు?

ఉ—తద్ధాత్వర్థక్రియలనియం దేశ్యక్రియ లనియం రెండువిధంబులు.

ప్ర.—అందు తద్ధాత్వర్థక్రియ నెన్ని విధంబులు?

ఉ—ఉపకృతిక్రియలనియం పరిణతిక్రియ లనియం సంపృతిక్రియ లనియం మూఁడు విధంబులం.

ప్ర—ఉపకృతిక్రియ లనఁగా నేవి? అవి యేలాగున నుండును?

ఉ—పుష్ణా ఇది మొదలయినవి యుపకృతిక్రియలు. అవి సంస్కృత కృత్యక్రియాయోగంబులై పోష నుతి అనియుండును.

ప్ర—పరిణతిక్రియ లనఁగా నేవి? అవి యేలాగున నుండును?

ఉ—భూ జి ఇది మొదలయినవి పరిణతిక్రియలు. అవి అవ్ అయ్ అను నాదేశంబులతో గూడి భవ్ జయ్ అని యుండును.

ప్ర—సంపృతిక్రియ లనఁగా నేవి? అవి యేలాగున నుండును?

ఉ—రంజ్ వన్ ఇది మొదలయినవి సంపృతిక్రియలు. అవి వికారంబు లేక యాలాగే యుండును.

ప్ర—ఈ త్రివిధక్రియలమీఁద స్వార్థమునందు నేమి యాగమంబుపచ్చును. అప్పుడు వానిరూపంబు లేలాగున నుండును?

ఉ.—వానిమీఁద స్వార్థమునందు నిచ్చుగాగమంబు వచ్చును అపుడు వాని రూపంబులు పోషించు నుత్పించు భరించు జయించు రంజించు పసించు అని యుండును.

ప్ర.—దేశ్యక్రియ లనఁగా నేఁటివి? అవి యేయాసన నుండును

ఉ.—మ్రొక్కు చేయు కను విను ఇవి మొదలయినవి దేశ్యక్రియలు. అవి వికారంబు లేక యూలాగే యుండును.

ప్ర.—పోషించు మొదలగు తత్సనుక్రియలు మ్రొక్కు మొదలగు దేశ్యక్రియలు నేయర్థములయందు వర్తించును?

ఉ.—వర్తమానార్థమునందును భవిష్యదర్థమునందును భూతార్థమునందును తద్ధర్మార్థమునందును స్వార్థమునందును వ్యతిరేకార్థమునందును వర్తించును.

ఇది క్రియాప్రకరణము.

## కర్తృపురుష ప్రకరణము

ప్ర.—కర్తృపురుష లనఁగా నేఁటివి?

ఉ.—పూర్వోక్తక్రియలకు కర్తను దెలుపుచున్న పురుషలు కర్తృపురుషలు.

ప్ర.—ఆ పురుష లెన్ని విధంబులు?

ఉ.—ప్రథమపురుష యనియు మధ్యమపురుష యనియు ఉత్తమపురుష యనియు మూఁడు విధంబులు.

ప్ర.—ప్రథమపురుష యనఁగా నేఁటివి?

ఉ.—తాను నీవు దక్క తక్కిన కర్తను దెలియఁజేయుచున్నది ప్రథమపురుష.

ప్ర.—మధ్యమపురుష యనఁగా నేఁటివి?

ఉ.—ఎదురు కర్తగాఁ దెలియఁజేయుచున్నది మధ్యమపురుష.

ప్ర.—ఉత్తమపురుష యనఁగా నేఁటిది?

ఉ.—తన్ను కర్తృకాఁ దెలియఁజేయుచున్నది ఉత్తమపురుష.

ప్ర.—ఆ పురుష లొక్కొక్కటి యెన్ని విధంబులు?

ఉ —ఏకవచనంబనియు బహువచనంబనియు నొక్కొకటి రెండేసి విధంబులం.

ప్ర.—ప్రథమపురుషలో నేకవచనరూపంబు లేవి? బహువచనరూపంబు లేవి?

ఉ.—డు ది దు అనునివి ఏకవచనరూపంబులం. రు వు వి అనునివి బహువచన రూపంబులు.

ప్ర.—ఆ యేకవచనంబులలో నెక్కడెక్కడ నేదేది వచ్చును?

ఉ.—మహత్తు కర్త యైనపుడు వర్తమానార్థమునందును భవిష్యదర్థమునందును వ్యతిరేకార్థమునందును డు వర్ణకము వచ్చును. అమహత్తు కర్త యైనపుడు వర్తమానార్థకమునందు ది వర్ణకమును భవిష్యదర్థవ్యతిరేకార్థములయందు డు వర్ణకమును వచ్చును.

ప్ర.—ఆ బహువచనంబులలో నెక్కడెక్కడ నేదేది వచ్చును?

ఉ —రు అనునది మహత్తులను స్త్రీలను కర్త లగునపుడు వర్తమానార్థమునందు వి వర్ణకమును భవిష్యద్వ్యతిరేకార్థములయందు వు వర్ణకమును వచ్చును.

ప్ర.—మధ్యమపురుషలో నేకవచనరూపంబు లేవి? బహువచనరూపంబు లేవి?

ఉ —వు ము అనునివి యేకవచనరూపంబులం. రు డు అనునివి బహువచన రూపంబులు.

ప్ర.—ఆ యేకవచనబహువచనంబులలో నెక్కడ నేది వచ్చును?

ఉ.—ము డు అనునివి ప్రార్థకార్థమునందును వు రు అనునివి తక్కిన యర్థములయందును వచ్చును.

ప్ర.—ఉత్తమపురుషలో నేకవచనరూపంబు లేవి? బహువచనరూపం బేది?

ఉ.—ము అనునది యేకవచనరూపంబు 'ము' అనునది బహువచన రూపంబు.

# ప్రశ్నోత్తరాంధ్రవ్యాకరణము

ప్ర—తత్సమక్రియలకును దేశ్యక్రియలకును వర్తమానార్థమునందు మహాత్తు కర్తయైనపుడు మూఁడు పురుషలయందు నేమి విశేషకార్యంబులు? ఏలాగు రూపంబులు?

ఉ—ఆ క్రియలయందు నించుగాగమసంబంధియగు చకారమునకు పకారమును దానిపైని చువర్ణకమును దానిపైన ఉత్వానుబంధకమును దానికి దీర్ఘమును విశేషకార్యంబులు. వాఁడు పోషింపుచున్నాఁడు వారు పోషింపుచున్నారు నీవు పోషింపుచున్నావు మీరు పోషింపుచున్నారు నేను పోషింపుచున్నాను మేము పోషింపుచున్నాము అని తత్సమక్రియలకు రూపంబులు. మ్రొక్కుచున్నాఁడు మ్రొక్కుచున్నాడు మ్రొక్కుచున్నావు మ్రొక్కుచున్నారు మ్రొక్కుచున్నావు మ్రొక్కుచున్నారు మ్రొక్కుచున్నాను మ్రొక్కుచున్నాము అని దేశ్యక్రియలకును రూపంబులు.

ప్ర—ఇచ్చోట నమవాత్తు కర్తయైనపు డేమి విశేషంబు?

ఉ—ఆపుడు ప్రథమపురుషైకవచనంబున పోషింపుచున్నది మ్రొక్కుచున్నది అనియును ఆ బహువచనంబునను లెర్యగ్దంబులు కర్తలగునపుడు పోషింపుచున్నవి మ్రొక్కుచున్నవి అనియును ఉత్వానుబంధమునకు విసర్జనీయములయందు దీర్ఘంబులు లేక రూపంబులు విశేషంబు.

ప్ర—తత్సమక్రియలకును దేశ్యక్రియలకును భవిష్యదర్థమునందు మహా! కర్తయైనపుడు మూఁడు పురుషలయందు నేమి విశేషకార్యంబుల ఏలాటి రూపంబులు?

ఉ—వానికి నపు డించుగాగమ చకారమునకు పకారమునకును ఆయంత్వమ కత్వమున దానికి నైకలానుబంధకమును విశేషకార్యంబులు. పోషింపఁగలఁడు మ్రొక్కఁగలఁడు పోషింపఁగలరు మ్రొక్కఁగలరు పోషింపఁగలవు మ్రొక్కఁగలవు పోషింపఁగలను మ్రొక్కఁగలను పోషింపఁగలము మ్రొక్కఁగలము అని రూపంబులు.

ప్ర.—ఇచ్ఛాది సమభిహృత్తు కర్తయైనపుడు నేలాగున రూపంబులు?

ఉ.—ఏకవచనంబున స్త్రీ పోషింపఁగలదు మ్రొక్కఁగలదు చిలుక పోషింపఁ గలదు మ్రొక్కఁగలదు అనియంను బహువచనంబున స్త్రీలు పోషింపఁ గలరు మ్రొక్కఁగలరు చిలుకలుపోషింపఁగలవు అనియంను రూపంబులు.

ప్ర.—తత్సమదేశ్యక్రియలకు భూతార్థమునందు నేమి విశేషకార్యంబులు? అపు డేలాగున రూపంబులు?

ఉ.—ప్రథమపురుషైకవచనంబునకు లోప మున్నపుడు క్రియాంత్యంబునకు నకారమును తక్కిన పురుషలయందు నంతటను క్రియాంత్యంబున కును పురుషులకు న్నికారమును ప్రథమపురుషదక్క తక్కిన పురుష లకు క్రిందుగా నివర్ణకమును వచ్చును అపుడు పోషించె మ్రొక్కె పోషించిరి మ్రొక్కిరి పోషించిలివి మ్రొక్కిలివి పోషించితిరి మ్రొక్కి తిరి పోషించిలిని మ్రొక్కిలిని పోషించిలిమి మ్రొక్కిలిమి అని రూపంబులం.

ప్ర.—ఇచ్ఛాది నిర్ణిగ్ధదంబులు కర్త లగునపు డేమి విశేషంబు?

ఉ.—బహువచనమం ఏకవచన మగును. దానికి చిలుకలు పోషించె మేఘ ములం వర్షించె పికములు మ్రోసె అని యుదాహరణంబులం.

ప్ర.—తత్సమదేశ్యక్రియలకు తద్ధర్మార్థమునందు నేమి విశేషకార్యంబులు? అపు డేలాగున రూపంబులు?

ఉ.—ప్రథమపురుషైకవచనలోపమును తక్కినపురుషలకు క్రిందుగా ది వర్ణకమును ఆ ది వర్ణకము పరంబగునపుడు క్రింద నున్న చకారం బునకు నొక షకారమున లోపము నొకషకారమున సా చకారమునకు షకారమును బిందుపర∘ లగు దకారమునకు తకారమును వచ్చును. అప్పుడు పోషించు మ్రొక్కు-పోషించుదురు పోషింపుదురు మ్రొక్కు దురు పోషించుదువు పోషింపుదువు మ్రొక్కుదువు పోషించుదురు పోషింపుదురు మ్రొక్కుదురు పోషించును పోషింపుదును మ్రొక్కు

దును పోషింతుము పోషింపుదుము మ్రొక్కుదుము అని రూపంబులం.

ప్ర.—ఇచ్చోట తిర్యగ్జడంబులు కర్తలైనపుడు ఏమి విశేషంబు?

ఉ.—బహువచనం బేకవచన మగును. దానికి చిలుకలు పోషించు వాద్యములు మ్రోయుం మేఘములు వర్షించు అని యుదాహారణంబులం.

ప్ర.—తన్ను దేశ్యక్రియలకు వ్యతిరేకార్థమునందు నేమి విశేషకార్యంబులు? ఏలాగున రూపంబులం?

ఉ.—ఆపుడు వాని యించుగాగమ చకారమునకు పకారమును విశేషకార్యంబులం. వానికి మహత్తు కర్తయైనపుడు పోషింపడు మ్రొక్కుడు పోషింపరు మ్రొక్కరు పోషింపను మ్రొక్కను పోషింపము మ్రొక్కుము అని రూపంబులు. అమహత్తులు కర్తలైనపుడు ప్రథమపురుషైకవచనమునందు పోషింపదు మ్రొక్కదు అనియును బహువచనమునందు తిర్యగ్జడంబులు కర్తలైనపుడు పోషింపవు మ్రొక్కవు అనియును విశేషరూపంబులం.

ప్ర.—తన్ను దేశ్యక్రియలకు ప్రార్థకార్థమునందు నేమి విశేషకార్యంబులం? ఏలాగున రూపంబులం?

ఉ.—వాని యించుగాగమ చకారమునకు పకారమును వానిపై వచ్చు ము కర్ణక దు వర్ణకములకు నొక షష్ఠంబున ఈకారమును విశేషకార్యంబులు. వానికి పోషింపుము పోషింపుమీ మ్రొక్కుము మ్రొక్కుమీ పోషింపుడు పోషింపుఁడీ మ్రొక్కుడు మ్రొక్కుఁడీ అని రూపంబులం.

ప్ర.—ఆ యూదేశరహితంబులైన ద్వ్యక్షరక్రియలయందు లఘుపూర్వకంబైన క్రియాంత్యవర్ణంబునకు నేమి విశేషంబు? దానికి నుదాహారణంబు లేలాగు?

ఉ.—దానికి నిత్వంబు వికల్పముగ వచ్చును. దానికి ఘటియించె ఘటించె నటియించె నటించె లెగియించె లెగించె ముగియించె ముగించె ఇత్యాదులందాహారణంబులం.

ప్ర.—కొన్ని క్రియ పరంబగునపుడు పూర్వమునం దున్న క్రియల కేమి విశేషంబు? దానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—దానికి నిత్యంబు వికల్పముగ వచ్చును. దానికి పోషించుకొనియె పోషించిరొనియె నులించికొనియె నులించుకొనియె కావించిరొనియె కావించుకొనియె నేర్చికొనియె నేర్చుకొనియె మ్రొక్కికొనియె మ్రొక్కుకొనియె అని యుదాహరణంబులు.

ప్ర.—రంజించు ఘటించు మొదలగు నకర్మక క్రియలకు నేమి విశేషంబు? దానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—వానియందున్న బిందుచకారంబులకు కొన్నియెడల నిత్యముగా రెంటికిని రెండు లకారంబులును కొన్నియెడల వికల్పముగా రెంటికిని రెండు లకారంబులును కొన్నియెడల రెంటికి నొకషష్ఠంబుని, రెండు లకారంబులు నొకషష్ఠంబున నొక లకారంబును వచ్చును. దానికి రంజిల్లుచున్నాఁడు ఘటిల్లుచున్నాఁడు-ఇవి మొదటి షష్ఠమునందును, సంతోషిల్లుచున్నాఁడు సంతోషింపుచున్నాఁడు ఉద్భవిల్లుచున్నాఁడు ఉద్భవింపుచున్నాఁడు చించిల్లుచున్నాఁడు చించింపుచున్నాఁడు-ఇవి రెండవషష్ఠమునందును వర్తిల్లుచున్నాఁడు వర్తిలుచున్నాఁడు శోభిల్లుచున్నాఁడు శోభిలుచున్నాఁడు ఇవి మూఁడవషష్ఠమునందు నుదాహరణంబులు.

ప్ర.—తత్సమక్రియలయందించుగాగమమునకు క్రిందుగా విశేషాగమంబెక్కడ వచ్చును? వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—ఆజ్ఞా విజ్ఞా సంజ్ఞా అను నివిమొదలగువానిమీఁద పుగాగమంబు విశేషంబుగా వచ్చును వానికి ఆజ్ఞాపించుచున్నాఁడు విజ్ఞాపించుచున్నాఁడు సంజ్ఞాపించుచున్నాఁడు ఇత్యాదు లుదాహరణంబులు.

ప్ర.—ఏనామపదంబులు క్రియాపదంబు లగును? వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—అస్తమ్ అవమ్ ఆంకర్ ఇత్యాది సంస్కృతావ్యయపదంబులును ఇపు పడి ఇనుమడి మూమ్మబడి సరడి తురంగలి చెంగలి తొలకరి తల్లడ ఇత్యాది దేశ్యపదంబులును క్రియాక్వివప్రత్యేకత్వే ఇంచుగాగమం బును బొంది క్రియాపదంబులగును. వానికి అస్తమించె అవమించె ఆంతరించె ఇరువడించె ఇనుమడించె మూమ్మడించె సరలడించె తురంగ లించె చెంగలించె తొలకరించె తల్లడించె అని యుదాహరణంబులం.

## కారయితృపురుషప్రకరణము

ప్ర.—కారయితృపురుష లనఁగా నేఁటివి? వాని భేదంబులను రూపం బులు నేఁటివి?

ఉ.—పూర్వోక్తక్రియలకు ప్రవర్తకకర్తను దెలుపుచున్న పురుషలం కార యితృపురుషలం. వానికి ప్రథమ మధ్యమాదిభేదంబులును రూపంబు లును కర్తృపురుషలకు వలెఁ దెలియఁదగినవి.

ప్ర.—పోషించు మొదలగు తత్సమక్రియలకును మ్రొక్కు మొదలగు దేశ్య క్రియలకును గారయితృపురుషలు వచ్చునపుడు నేమి విశేషకార్యం బులు? అప్పుడు వానిరూపంబు లేలాగు?

ఉ.—వానిమీఁద శా యర్థమునందు నించుపర్ణకంబును దానిఁ బంద నున్న నించుగాగమ చకారమునకు పకారమును విశేషంబులగు కార్యంబులు అపుడు పోషింపించు నుతింపించు అనుభవింపించు జయింపించు రంజిం పించు వసింపించు మ్రొక్కించు చేయించు అని రూపంబులు.

ప్ర.—పోషింపించు మ్రొక్కించు మొదలగువానికి నర్థంబులును వానిమీఁద పురుషరూపంబులును అపుడు కార్యంబులు నేలాగు?

ఉ.—అన్నియును మునుపు తత్సమదేశ్యక్రియలకుఁ జెప్పినట్లే వచ్చును.

ప్ర.—వర్తమానాద్యర్థములందు వానిరూపంబు లేలాగు?

ఉ.—వర్తమానాద్యర్థంబులయందు పోషింపింపుచున్నాఁడు మ్రొక్కింపు చున్నాఁడు అనియును భవిష్యదర్థమునందు పోషింపింపఁగలఁడు

మ్రొక్కింపఁగలఁడు అనియును భూతార్థమునందు పోషింపఁడు మ్రొక్కించె మ్రొక్కించె అనియును తద్ధర్మార్థమునందు పోషింపఁడు మ్రొక్కించు అనియును వ్యతిరేకార్థమునందు పోషింపఁడు మ్రొక్కింపఁడు అనియును ప్రార్థనార్థమునందు పోషింపుము మ్రొక్కింపుము అనియును వర్తమానభవిష్యద్వ్యతిరేకార్థములయందు స్త్రీపురుషబహువచనములు కర్తలగునపుడు పోషింపుచున్నది పోషింపుచున్నవి పోషింపఁగలదు పోషింపఁగలవు పోషింపఁడు పోషింపఁరు అనియుమ రూపంబులం.

ప్ర.—రంజించు ఘటించు మొదలగు సకర్మకక్రియలకు కారయితృకర్తృమునందు నేమి విశేషంబు! అపుడు వానిరూపంబు లేరీతిగాను!

ఉ.—కారయితృకర్తృమునందు వచ్చే నించువర్ణకమునకు ముందనున్న ఇంచుగాగమబిందు చకారంబులకు లకారద్వయము లేమియు నొకపక్షంబున రూపంబుల విశేషంబులు దానికి రంజింపుచున్నాఁడు రంజింపుచున్నాఁడు ఘటింపుచున్నాఁడు ఘటింపింపుచున్నాఁడు అని తీరాగుణ రూపంబులం.

ప్ర.—కారయితృకర్తృమునందు నేక్రియలకు నించుగాగమమునకు బదులుగా విశేషాగమంబు వచ్చును! వానికి నుదాహరణంబు లేరీతిగాను!

ఉ.—ప్రస్థా ప్రతిష్ఠా ఉద్ధా అనునివి మొదలగు వానిముంద పుగాగమంబు విశేషంబుగ వచ్చును. వానికి ప్రస్థాపింపుచున్నాఁడు ప్రతిష్ఠాపింపుచున్నాఁడు ఉద్ధాపింపుచున్నాఁడు ఇత్యాదు లుదాహరణంబులు.

## కర్మపురుషప్రకరణము

ప్ర.—కర్మపురుష లనఁగా నేరీతివి!

ఉ.—పోషించు మ్రొక్కు మొదలగు కర్తృను ధాత్వ్యర్థక్రియలకు కర్మమును దెలియఁజేయించుచున్న పురుషలు కర్మపురుషలు.

ప్ర.—ఆ క్రియలముంద నా పురుషలు వచ్చునపు డేమి విశేషంబు!

ఉ.—వానిముంద నపుడు పర్యనుబంధమును దానిముంద నున్న యించుగాగమమున కర్త్వమును ఆ చకారమునకు పకారమును విశేషకార్యం

ఱులు. తక్కిన కార్యంబు లన్నియును కర్తృపురుషలయందుఁ జెల్ల వచ్చును.

ప్ర.—వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—వర్తమానార్థమునందు పోషింపఁబడుచున్నాఁడు మ్రొక్కఁబడుచున్నాఁడు అనియును భవిష్యదర్థమునందు పోషింపఁబడఁగలఁడు మ్రొక్కఁబడఁగలఁడు అనియును భూతార్థమునందు పోషింపఁబడె మ్రొక్కఁబడె అనియును తద్ధర్మార్థమునందు పోషింపఁబడు మ్రొక్కఁబడు అనియును వ్యతిరేకార్థమునందు పోషింపఁబడఁడు మ్రొక్కఁబడఁడు అనియును హేత్వర్థమునందు పోషింపఁబడుమా మ్రొక్కఁబడుమా అనియును స్త్రీపుంనపుంసకంబులు కర్తలగునపుడు వర్తమానాద్యర్థములయందు పోషింపఁబడుచున్నది పోషింపఁబడుచున్నవి పోషింపఁబడఁగలదు పోషింపఁబడఁగలవు పోషింపఁబడదు పోషింపఁబడవు అనియు నుదాహరణంబులు..

## విశేషప్రకరణము

ప్ర.—కర్త్రర్థమునందును కార్యకర్తృత్వమునందును కర్మార్థమునందును పురుషలకు ప్రకృతులైన తత్సను ధాత్వాక్రియలమీఁద క్త్వాప్రత్యయార్థము సందు నేమి వచ్చును? అపుడు వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—అలాంటి తత్సను ధాత్వాక్రియలమీఁద నికారంబువచ్చును. వానికి పోషించివచ్చె మ్రొక్కివచ్చె పోషింపించివచ్చె మ్రొక్కించివచ్చె పోషింపఁబడివచ్చె మ్రొక్కఁబడివచ్చె ఇత్యాదులుదాహరణంబులు. వీనిమీఁద విధిక్తులులేవు.

ప్ర.—ఆ త్రివిధప్రకృత్యాక్రియలమీఁద వ్యతిరేకార్థము వివక్షించినపుడు క్త్వాప్రత్యయార్థమునందు నేమి వచ్చును? అపుడు వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—ఆ క్రియలమీఁద నపుడు కవర్ణకమును దానికిఁంద నున్న క్రియాంత్యంబునకు నకారమును ఇంచుగాగమచకారమునకు ఇకారమును

వచ్చును. వానికి పోషింపక వచ్చె మ్రొక్కక వచ్చె పోషింపింపక వచ్చె మ్రొక్కింపక వచ్చె పోషింపఁబడక వచ్చె మ్రొక్కఁబడక వచ్చె ఇత్యాదు లుదాహరణంబులం. వీనిమీఁద విధిక్తులు లేవు.

ప్ర.—ఆ త్రివిధప్రకృతిక్రియలమీఁద తుమున్నర్థమునందు నేమి వచ్చును? అపుడు వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—అపుడు వానియాశ్వర్థమున కర్తృమును దానిక్రింద నున్న ఇంచుగా గమచకారమునకు ఇకారమును వచ్చును వానికి పోషింపలేఁడు మ్రొక్కలేఁడు పోషింపింపలేఁడు మ్రొక్కింపలేఁడు పోషింపఁబడ లేఁడు మ్రొక్కఁబడలేఁడు ఇత్యాదు లుదాహరణంబులం. వీనిమీఁద విధిక్తులు లేవు.

ప్ర.—ఆ త్రివిధప్రకృతిక్రియలమీఁద భావార్థమునందు నేమి వచ్చును? అపుడు వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—వానిమీఁద నపుడు టవర్ణకము వచ్చును వానికి పోషించుట మ్రొక్కుట పోషింపించుట మ్రొక్కించుట పోషింపఁబడుట మ్రొక్కఁబడుట ఇత్యాదు లుదాహరణంబులం. వీనిమీఁద విధిక్తులు గలవు.

ప్ర.—క్రియలమీఁదను నామంబులమీఁద నున్న ప్రశ్నార్థమునందు నేమి వచ్చును? వానికి నుదాహరణంబు లేలాగు?

శ.—వానిమీఁద నేకారాకారంబులు వచ్చును. వానికి పోషించితివె పోషించి తివా పలుకవేటికే నాతోఁడ యని యుదాహరణంబులం.

ప్ర.—వ్యతిరేక క్రియలమీఁద ప్రార్థనార్థమునందు నేమి వచ్చును? అపుడు వానికి నుదాహరణంబు లేలాగు?

శ.—అపుడు వానిమీఁద నేకారోకారంబులు వచ్చును. వానికి మమ్ము రక్షిం పవే రక్షింపవో అని యుదాహరణంబులం.

ప్ర.—క్రియలమీఁదను నామములమీఁదను సంబోధనార్థమునందు నేమి వచ్చును? అప్పుడు వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—ఒ నిమీఁద నపుడు ఓకారంబు వచ్చును దానికి పోషించుమో పోషించఁడో వాఁడో వీఁడో అని యుదాహరణంబులు.

ప్ర.—తక్కిన క్రియలకంటెను దేశ్యక్రియలకు పురుషులయందు లర్థములయందును వచనంబులయందు నేమి విశేషంబు? అప్పుడు వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—కొన్ని దేశ్యక్రియలకు వర్జ్యాగమంబు విశేషంబు. వానికి వచ్చుచ న్నాఁడు రాఁడు రాఁగలఁడు వచ్చు వత్తురు రప్పించెఁ రాఁబించెఁ అని యుదాహరణంబులు.

ప్ర.—ఉకారాంతదేశ్యక్రియోపచయంబులకు నేమి విశేషంబు? అప్పుడు వానికి నుదాహరణంబు లేలాగు?

ఉ.—వానికి నొక పక్షంబున నుకారలోపము వచ్చును వానికి చోతురు చోతుర్ చోదరు చోదర్ అని యుదాహరణంబులు.

క్రియాపరిచ్ఛేదము సమాప్తము.

సంపూర్ణము

16049*

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1951.